# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

శుక్రవారం 19, డిసెంబర్ 2025 | 16 పేజీలు






2వ పేజీలో...

## భద్రాచలం వద్ద ఉద్రిక్తత

మృతుడు రవివర్మ బంధువులు బ్రిడ్జి రహదారిపై బైఠాయింపు

భద్రాచలం ప్రభాతవార్త

ఎమ్మెల్యే హామీతో నిరసన విరమణ

స్థానిక పోరులో ఎర్రజెండా రెపరెపలు

అరుణ పతాకను ఆదరించిన ప్రజలు

అధికార పార్టీకీ తప్పని ఆపసోపాలు

ఎర్ర సైన్యం ధాటికి పనిచేయని ప్రలోభాలు

పల్లె పోరులో సీపీఐ కి పూర్వవైభవం

37 సర్పంచ్ స్థానాలు కామ్రేడ్స్ కైవసం

విజయతీరాలకు చేర్చిన కూనంనేని

ఫలించిన సాబీర్ పాషా పాచికలు







# పోరు బిడ్డలకే పల్లెల పట్టం

2వ పేజీలో...

**కొత్తగూడెం, ప్రభాతవార్త :** గూడెం ప్రజలు మరోసారి ఎర్ర జెండా ఎత్తారు. పల్లె పోరులో ఎర్ర సైన్యానికి పట్టం కట్టారు. సుక్క.. ముక్క.. ఓటుకు నోటు వంటి ప్రలోభాలకు లొంగక భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) అభ్యర్థులను ఆదరించారు. అధికార కాంగ్రెస్ పార్టీకి సైతం ముచ్చెమటలు పట్టిస్తూ పల్లెల్లో సీపీఐ సత్తాను చాటారు. నియోజకవర్గంలో 37 సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా కొత్తగూడెంను సీపీఐ కంచుకోటగా చాటడంలో ఆ పార్టీ నేతలు సఫలీకృతులయ్యారు. గూడెంలో సత్తా చాటడం ద్వారా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు యావత్ రాష్ట్ర పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం నింపగలిగారు. కూనంనేని రాజకీయ చతురత.. షాబీర్ పాషా వ్యూహాలు వెరసి ప్రధాన రాజకీయ పక్షాలు ఖంగుతినేలా పల్లెల్లో సిపిఐ కి పూర్వవైభవం తెచ్చిపెట్టారు.

# ఆర్ఎంపిలకు.. 60 శాతం?

2వ పేజీలో...



వైద్యో నారాయణ హరి అన్నారు పెద్దలు కానీ కొంత మంది వైద్యులు దానర్జనే స్వలాభంగా చేసుకొని తమ వైద్య వృత్తిని వ్యాపారంగా మలచుకొని తమ హాస్పిటల్ పి ఆర్ ఓ ల ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని ఆర్ ఎం పి లకు పర్సెంటేజీ ఆశ చూపి స్తూ పేద, మధ్యతరగతి ప్రజలను తమ హాస్పిటల్ వైపుకు వచ్చే విధంగా చేసుకుం టున్నారు. ప్రస్తుతం నగరంలో హాస్పిటల్ సంఖ్య పెరగడంతో ఆయా హాస్పిటల్ యాజమాన్యం ప్రజలను లోబర్చు కోవడం కోసం గ్రామాలలో హెల్త్ క్యాంపులు,ఖరీదైన వైద్య పరీక్షలు 50!! రాయితీ అని ప్రకటనలు చేస్తూన్నారు. వైద్యం దేవుడెరుగు కానీ కొన్ని హాస్పిటల్ వైద్యులకు వ్యాపారమే ముఖ్యమైనదని ప్రజలు ఆరోస్తున్నారు.ప్రవేట్ ఆసుపత్రుల దోపిడీ పై కదానాలు ఎన్ని వచ్చిన ప్రసున్నం చేసుకోలేక సాయి కృష్ణ ఎఫెక్ట్ కేర్ తీసుకోవడం లేదని, వైద్య ఆరోగ్య శాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారని ప్రజలు ఆరోస్తున్నారు.

ఖమ్మం వైద్యవిభాగం, ( ప్రభాతవార్త )

వైద్యం మాటున వ్యాపారం.!

ప్రవేట్ ఆసుపత్రుల దందా..

సాయి కృప కృష్ణ లీల ఎఫెక్ట్ కేర్ ల ప్రసన్నలా

నిమ్మకు నీరేతినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ



## కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం..

# డెడికేటెడ్‌గా పనిచేస్తాం

జనంబాటలో భాగంగా 13 జిల్లాల పర్యటన పూర్తి చేసుకున్నాం

సింగరేణి కార్మికుల సమస్యలపై హెచ్ఎంఎస్, జాగృతి కలిసి పోరాటం

తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 18: కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం జాగృతి డెడికేటెడ్ గా పనిచేస్తుందని జనంబాటలో భాగంగా 13 జిల్లాల పర్యటన పూర్తిచేసుకున్నట్లు, కొత్తగూడెం లో రెండు రోజుల పాటు ప్రజల సమస్యలు తెలుసుకోనున్నట్లు తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆమె గురువారం తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా మణుగూరుకు విచ్చేసి ఇటీవల మృతి

# పోరు బిడ్డలకే పల్లెల పట్టం

(మొదటి పేజీ తరువాయి..)

**అధికార పార్టీకీ తప్పని ఆపసోపాలు...**

రాష్ట్రంలో అధికారంలో తమ పార్టీ ఉంది కచ్చితంగా స్థానికంగా కూడా తామే గెలుస్తామంటూ విర్రవిగిన అధికార పార్టీ అభ్యర్థులకు సిపిఐ అభ్యర్థులు ముచ్చెమటలు పట్టించారని చెప్పక తప్పదు కొన్ని పంచాయితీలో కాంగ్రెస్ గెలిచిన మరికొన్ని పంచాయతీల్లో అతి తక్కువ ఓట్లతో గెలుపొందడం కొన్ని పంచాయతీలు, అసలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు కూడా లేకపోవడం మరి దారుణంగా అనిపిస్తుంది అధికార పార్టీ అయినా కానీ ప్రజలు తమ అభిమానాన్ని సిపిఐ వైపు చూపించారు. కొన్ని పంచాయతీల్లో మాత్రం కేవలం ఒకట్రెండు ఓట్ల తేడాతో సిపిఐ నాయకులూ ఓటమి చవిచూశారు. కొత్తగూడెం నియోజకవర్గం లో 49 సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా 37 సర్పంచ్ దానాలను సిపిఐ దక్కించుకొని గట్టి పోటీని ఇచ్చింది.

**జనం హృదయాల్లో చెరగని ముద్ర ...**

సిపిఐ పార్టీ జనం హృదయాల్లో చెరగని ముద్ర వేసుకొని కొత్తగూడెం నియోజకవర్గం లో తన సత్తాను చాటుకుంది. అధికార పార్టీని కాదని జనం అంతా సిపిఐ పార్టీకే నీరాజనం పలికారు. నియోజకవర్గంలో 37 సర్పంచ్ స్థానాలను సిపిఐ పార్టీకి కట్టబెట్టారు. కొన్ని పంచాయతీల్లో ఏకగ్రీవం కూడా చేసుకున్నారు. కచ్చితంగా సిపిఐ ద్వారానే తమకు అభివృద్ధి జరుగుతుందని తమ ప్రాంతాలు అభివృద్ధి కావాలన్నా తమ సమస్యలు పరిష్కారం కావాలన్న అది సిపిఐ నాయకుల ద్వారానే సాధ్యమని విశ్వసించి వారు అనుకున్న రీతిగానే కచ్చితంగా ఎర్రసైన్యానికి జేజేలు పలికించారు. నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీకి వచ్చిన ఓటు బ్యాంకును చూస్తే ఖచ్చితంగా జనం హృదయాల్లో ఏ మేరకు అభిమానం ఉందో వెల్లడవుతుందంటూ ప్రతి ఒక్కరు చెప్పుకనే చెప్పున్నారు.

**రాబోయే ఎన్నికలపై తీవ్ర ప్రభావం..?**

భవిష్యత్తులో జరగబోయే ఎన్నికలపై పంచాయతీ ఎన్నికల తీర్పు తీవ్ర ప్రభావం చూపనున్నట్లు తెలుస్తోంది. కొత్తగూడెం నియోజకవర్గం లో సిపిఐ పార్టీకి 39,005 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీకి 37,361 ఓట్లు వచ్చాయి. ఈ వ్యత్యాసాన్ని పరిశీలిస్తే అధికార పార్టీ కంటే సిపిఐ పార్టీకే జనం మద్దతు ఎక్కువగా ఉందని, త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలతో పాటు కార్పొరేషన్ ఎన్నికలపై కూడా తీవ్ర ప్రభావం చూపునున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. ఓటు బ్యాంకు ఇలానే కొనసాగితే కచ్చితంగా రాబోయే ఎన్నికల్లో సిపిఐ పార్టీ గట్టి పోటీగా నిలబడి మరిన్ని స్థానాలు కైవసం చేసుకుని అవకాశం కూడా లేకపోలేదని పలువురు చెప్తున్నారు.

**విజయతీరాలు చేర్చిన కూనంనేని రాజకీయ చతురత...**

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసుకున్న అనేక వ్యూహాత్మక పరిణామాలతో సిపిఐ తన అభ్యర్థులను భరిలోకి దింపింది. దీంతో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు రాజకీయ చతురత అభ్యర్థులను విజయ తీరాలకు చేర్చింది. అధ్యాంతం అభ్యర్థుల విజయాన్ని కాంక్షి స్తూ వాతావరణ పరిస్థితులను సైతం లెక్కచేయ కుండా ప్రచారాల్లో పాల్గొన్ని ఆయా ప్రాంతాల్లో ప్రత్యర్థులతో ఎదురయ్యే ప్రతికూల పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసుకుంటూ సిపిఐ బలపరిచిన అభ్యర్థులకు దిశా నిర్దేశం చేసి విజయ తీరాలు చేర్చారు. మరో ప్రక్క సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా ప్రతి ప్రాంతాన్ని చుట్టిముట్టి తనదైన శైలిలో రాజకీయ పరిస్థితులను లెక్కలు కడుతూ పారించిన పాచిక గెలుపు తీరాలకు చేర్చింది. ఓ ప్రక్క కూనంనేని, మరో ప్రక్క సాబీర్ పాషా కొత్తగూడెం నియోజకవర్గం వ్యాప్తంగా సిపిఐ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపుకోసం రాష్ట్ర, జిల్లా, ఆయా మండలాల నాయకత్వాలను కలుపుకుని అహర్నిశలు శ్రమించారు. దీంతో కొత్తగూడెం నియోజ కవర్గంలో సిపిఐ తిరుగులేని శక్తిగా మరోసారి అవతరించింది.

**సిపిఐ కాంగ్రెస్కు పోలైన ఓట్ల వివరాలు...**

| మండలం | సిపిఐ | కాంగ్రెస్ |
|---|---|---|
| చుంచుపల్లి | 14,313 | 8,550 |
| పాల్వంచ | 9,652 | 9,478 |
| లక్ష్మీ దేవిపల్లి | 10,727 | 12,509 |
| సుజాతనగర్ | 4313 | 6824 |
| మొత్తం | 39,005 | 37,361 |

# ఆర్ఎంపిలకు..

(మొదటి పేజీ తరువాయి..)

వైద్య రంగం లో భాగ్యనగరం తరువాత రాష్ట్రం లోఖమ్మం జిల్లా లో అత్యధిక ప్రైవేట్ ఆసుపత్రులు ఉన్నాయి. ఖమ్మం జిల్లాలోగ్రామీణ ప్రాంతాలు ఎక్కువగా ఉండటంతో పేద మధ్యతరగతి ఆదివాసీలకులక్ష్యంగా చేసుకొని ఆర్ ఎంపీల ద్వారా ప్రైవేట్ ఆసుపత్రులు తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలు కొనసాగిస్తున్నారు. కొన్ని ప్రైవేట్ఆసుపత్రులు రోగులను ఆకర్షిండం కోసం మండలం, గ్రామాలలో హెల్త్ క్యాంపలను ఏర్పాటు చేసి బాధితులను ఆర్ ఎం పి ల తమ హాస్పిటల్ రప్పించుకునే విధంగా ప్రయత్నాలు చేస్తూ తద్వారా తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రైవేట్ ఆసుపత్రితో పి ఆర్ ఓ ల ద్వారా గ్రామాలతో ఉన్న అర్ఎంపీలకు అధిమొత్తములో కమిషన్ లు అందిస్తూ పేద ప్రజల జేబులకు చిల్లు పడేలాచేస్తున్నారు. అదేవిధంగా ఆసుపత్రుల ల్యాబ్ లో వివిధ పరీక్షల పేరుతో వేలాదిరూపాయలు దండుకుంటున్నారు. ఒక ఆసుపత్రి అర్ఎంపీ ద్వారాబాదితులు వస్తే బిల్ వేసి దాని నుండి 60 శాతం అర్ఎంపీలకు ఇవ్వడం,వైద్య పరీక్ష లలో కూడా కమిషన్ ఇవ్వడం గమనార్హం. అర్ఎంపీలకు ఒక ఆసుపత్రి40 శాతం, మరో ఆసుపత్రి 50 శాతం కమిషన్ ఇవ్వడంతో ఎవరు ఎక్కువ కమీషనర్ ఇస్తారోవారి ఆసుపత్రులకే బాధితులను పంపడంవిశేషం.ఇంత దాందా జరుగుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం పలు అనుమానాలను తావిస్తుంది. ఇది ఇలా ఉండగా కొన్ని ప్రైవేట్ హాస్పిటల్ లోఆర్.ఎం.ఓ ల ద్వారా వచ్చిన బాధితులను భయభ్రాంతులకు గురి చేసిఅధిక మొత్తంలో డబ్బులు వాసులు చేస్తున్నారు. కొంత మంది డాక్టర్లు ప్రజలకు మెరుగైన వైద్యం అందిచేందుకు ఆసుపత్రి నిర్మించి ఆర్ ఎం పి లను దగ్గరలకు రానీకుండామెరుగైన వైద్యం అందిస్తున్నారు.కానీ కొన్ని ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యం మాత్రం మల్టి స్పెషయాలిటీ, సూపర్స్పెషయాలిటీ పేరుతో ఆసుపత్రులను నిర్మించి ఆర్ ఎం పి ల సహాయ సహకారాలతోమీకింత మాకింత అని ధరలు నిర్మించి ప్రజలను పట్టిపీడిస్తున్నారు. జిల్లా కలెక్టర్ పలుమార్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖతో ఎన్ని సమీక్షలు నిరహించిపప్పటికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నిర్లక్ష ధోరణి వ్యవహరించడంతో ప్రవేట్ ఆసుపత్రుల వ్యాపారం మూడు పూలు ఆరుకాయలుగా విరాజిల్లుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటి కైనా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధిక ఫీజులు, ఆర్ ఎం పి లను ప్రోత్సహిస్తున్న ప్రవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం డెడికేటెడ్‌గా పనిచేస్తాం

(మొదటి పేజీ తరువాయి..)



చెందిన జాగృతి నాయకురాలు కారంగుల మల్లేశ్వరి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. కొత్తగూడెంలో ఉన్న 12 లక్షల మంది ప్రజల అభివృద్ధి కోసం మంచి కార్యాచరణ చేపడతామని, సింగరేణి పుట్టినిల్లు అయిన కొత్తగూడెంకు రావటం నా అదృష్టమని అన్నారు. కొత్తగూడెం లో పుట్టిన వారికి హైదరాబాద్ రావాల్సిన అవసరం లేదని మేము అనుకునే వాళ్లం అని,అన్ని కంపెనీలు, ఉద్యోగాలు వాళ్లకు ఉంటాయని గతంలో అనుకున్నాం అని అన్నారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారిందని, చాలా కంపెనీలు మూత పడ్డాయి అని అన్నారు. పెద్ద కంపెనీలు కొత్తగా ఉద్యోగులను తీసుకోవటం లేదు. స్థానికులకు అవకాశాలు రావటం లేదన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్ లో కొత్త కంపెనీలు రావటం లేదన్నారు. కొత్తగూడెంలో ఉన్న 12 లక్షల మంది ప్రజల అభివృద్ధి కోసం మంచి కార్యాచరణ చేపడతామని అన్నారు. అందులో భాగంగానే రెండు రోజులు ప్రజల సమస్యలను తెలుసుకోవటం జరుగుతుందన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలపై హెచ్ఎంఎస్, జాగృతి కలిసి పోరాటం చేస్తున్నామన్నారు. హైదరాబాద్ లోని సింగరేణి భవన్ ను ముట్టడిస్తేనే మెడికల్ బోర్డు పెట్టారని, కానీ ఆ మెడికల్ బోర్డు కార్మికులను మోసం చేసే విధంగా ఉందన్నారు. కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం జాగృతి డెడికేటెడ్ గా పనిచేస్తుందన్నారు. జనంబాటలో భాగంగా 13 జిల్లాల పర్యటన పూర్తి చేసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు నవీనా చారి, సుందర్, పవన్ నాయక్, వీరన్న, హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు కోడిపల్లి శ్రీలత, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం వద్ద ఉద్రిక్తత

భద్రాచలం ప్రభాతవార్త

భద్రాచలం గోదావరి వంతెన వద్ద గురువారం ఉదయం ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. గురువారం సజ్జ రవివర్మపై భౌతిక దాడికి పాల్పడి హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలని బంధువులు భద్రాచలం సారపాక వెళ్లే వంతెన ముందు బైఠాయించారు. మాకు న్యాయం చేయండి మహాప్రభో... గంజాయి మూకల ఆగడాలు అరికట్టాలి... హత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి అంటూ నినాదాలు చేశారు. పరిస్థితిని కుదుటపడేందుకు పోలీసులు ప్రయత్నించారు. కాగా భద్రాచలం ఎమ్మెల్యే డా. వెంకట్రావు సంఘటన జరిగే నిరసన ప్రదేశానికి చేరుకొని బాధిత రవి వర్మ కుటుంబ సభ్యులను ఓదార్చారు. నిందితులకు ఖచ్చితంగా శిక్ష పడేందుకు ప్రయత్నిస్తానని, కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున తగు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో రవివర్మ కుటుంబ సభ్యులు నిరసనను విరమించారు. అయితే గురువారం జరిగిన దాడిలో గాయపడిన వారు నిందితులకు శిక్ష వేయించాలన్న డిమాండ్ తో ఒంటి మీద పెట్రోల్ పోసుకోవడం కొంత ఆందోళనకు గురి చేసింది. కాగా పరిస్థితిని పోలీసులు అదుపు చేశారు.

# కర్తవ్యనిష్ఠతో పనిచేయడం ఎన్నికల విజయానికి ప్రధాన కారణం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహించిన గ్రామపంచాయితీ ఎన్నికలు మూడు విడతలుగా పూర్తిగా శాంతియుత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గురువారం ప్రకటించారు. ప్రజల సహకారం, అధికారుల సమన్వయం, పోలీసు విభాగం కర్తవ్యనిష్ఠతో పనిచేయడం ఈ ఎన్నికల విజయానికి ప్రధాన కారణమని తెలిపారు.ఎన్నికల భద్రత కోసం అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా సిబ్బందితో పాటు ఇతర జిల్లాల నుండి వచ్చిన సిబ్బందితో సహా 950 మందికి పైగా పోలీసు సిబ్బంది విడత వారీగా విధులు నిర్వర్తించినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన రోజునుంచే జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణకు కఠిన చర్యలు చేపట్టినట్లు వివరించారు. జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 4 చెక్‌పోస్టుల్లో వాహనాలపై క్షుణ్ణమైన తనిఖీలు నిర్వహించడంతో పాటు గ్రామాలలో, రహదారులపై బాంబ్ స్క్వాడ్ టీములతో విస్తృతంగా నిఘా కొనసాగించామని ఎస్పీ తెలిపారు. ఈ తనిఖీల్లో రూ.8,400 నగదు, రూ.14 లక్షల విలువైన మద్యం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. వివిధ చట్టవిరుద్ధ చర్యలకు సంబంధించి 107 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అదనంగా గత ఎన్నికల్లో ఘర్షణలకు కారణమైన వ్యక్తులు, రౌడీషీటర్లు, అనుమానాస్పద వ్యక్తులపై ముందస్తు చర్యలుగా 139 కేసుల్లో 377 మందిని బైండోవర్ చేసినట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో చలి, పగలు, రాత్రి అన్న తేడా లేకుండా కర్తవ్యదీక్షతో పనిచేసిన పోలీసు సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు, వివిధ శాఖల అధికారులు, పోలీసు విభాగం అందరూ సమన్వయంతో పనిచేయడంతోనే ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో సర్పంచుల విజయం

వైరా టౌన్ డిసెంబర్ 18 (ప్రభాత వార్త)

వైరా నియోజకవర్గంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల తీరును మరియు రాందాస్ నాయక్ చేస్తున్న అభివృద్ధికి పట్టం కట్టే విధంగా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ సర్పంచులు విజయం సాధించడం పట్ల గురువారం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇంచార్జ్ గాంధీ ప్రవీణ్ మర్యాదపూర్వక కలిసి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదు అనే విధంగా స్థానిక సంస్థలు ఎన్నికల ఫలితాలు రావడం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కృషి అని ఆయన చేస్తున్న అభివృద్ధి ప్రభుత్వ సంక్షేమాలను ప్రజలకు అందిస్తున్న నాయకుడు రాఃదాసు నాయక్ అని. రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో రానున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మరిన్ని సీట్లు గెలుస్తుందని. ఈ సందర్భంగా రాందాసు నాయక్ నాయకత్వం లో కాంగ్రెస్ శ్రేణులు ఎంతో సంతోషంగా సంబరాలు జరుపుకుంటున్నారని అన్నారు. రాందాస్ నాయక్ కు అభినందనలు తెలియజేసిన వారిలో వాసవి క్లబ్ నాయకులు తాడికొండ రాము ఉన్నారు

### హృదయపూర్వక ధన్యవాదాలు:

### ఎమ్మెల్యే రామదాస్ నాయక్

గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందించిన వైరా నియోజకవర్గ ప్రజలందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ ఘన విజయానికి కారణమైన పార్టీ తరఫున అహర్నిశలు శ్రమించి పని చేసిన ప్రతి నాయకుడు, కార్యకర్త, అభిమానులకు నా ప్రత్యేక అభినందనలు. మీ అంకితభావం, నిబద్ధత, కృషి వలననే ఈ ఫలితం సాధ్యమైంది. అలాగే ఈ ఎన్నికలలో గెలుపొందిన ప్రతి సర్పంచ్ కి నా హృదయపూర్వక శుభాకాంక్షలు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మీరు సమర్థవంతంగా పనిచేస్తారని ఆశిస్తున్నాను. ఈ ఎన్నికల ఫలితాలు నాపై, కాంగ్రెస్ పార్టీపై నియోజకవర్గ ప్రజలు ఉంచిన విశ్వాసానికి స్పష్టమైన నిదర్శనం. మీ ఆశయాలను, నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయకుండా వైరా నియోజకవర్గ



సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. ఫలితాలు సమగ్ర లె క్కభద్రాద్రి కొత్తగూడెం జిల్లా (జూలూరుపాడు మండలం) ఖమ్మం జిల్లా (సింగరేణి, ఏనుకూరు, వైరా రూరల్, కొణిజర్ల మండలాలు) పరిధిలోని వైరా నియోజకవర్గం మొత్తం గ్రామపంచాయతీలు : 139 కోర్టు స్టే వల్ల ఎన్నికలు నిలిచినవి 05 ఎన్నికలు జరిగిన గ్రామపంచాయతీలు : 134 పార్టీ వారీగా ఎన్నికల ఫలితాలు. కాంగ్రెస్ పార్టీ - 105 బీఆర్ఎస్ పార్టీ - 15 ఇండిపెండెంట్ - 09 సీపీఐ - 03 సీపీఎం - 01 టీడీపీ - 01 విజయం ప్రజలది బాధ్యత మా దని మీ సేవకుడిగా ఎప్పుడూ ఉంటానని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఏసీబీ వలలో కారేపల్లి రెవెన్యూ ఇన్స్పెక్టర్

కారేపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త



కారేపల్లి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్(ఆర్ఐ) దౌలూరి శుభకామేశ్వరి దేవి ఏసీబీ వలలో చిక్కారు. ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... కారేపల్లి మండలానికి చెందిన ఓ వ్యక్తి దగ్గర ఆర్ఐ శుభ కామేశ్వరి దేవి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ నివేదికను రాసేందుకు పదివేల రూపాయలు డిమాండ్ చేసింది. దీంతో బాధితుడి వద్దనుండి నగదు రూపంలో లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్ గా దొరికిపోయింది. బాధితుని ఫిర్యాదుతో కారేపల్లిలోని ఆమె ఇంటి వద్ద ఎసిబి సిబ్బందితో వలవేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఏదైనా పని చేసేందుకు లంచం అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 నెంబర్కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఫిర్యాదుదారుని వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## గంజాయి కేసులో నిందితుడికి 10 సంవత్సరాల శిక్ష

ఖమ్మం లీగల్ డిసెంబర్ 18 ప్రభాతవార్త:

ఖమ్మం పట్టణం నకు చెందినారపొంగు కళ్యాణ్ కు గంజాయి కేసులో 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 50,వేల రూపాయల జరిమానా విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె.ఉమాదేవి గురువారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ది 2710 2023 న ఖమ్మం పట్టణములోని ఆటోనగర్ ఆర్చి వద్ద ఖమ్మం రూరల్ పోలీసులు వాహనాలు ను తనిఖీలు నిర్వహించగా, నిందితుడు ఆటోనగర్ ఆర్చి వద్ద ఆటో దిగి అనుమానస్పదంగా తిరుగుచుండగా అతనిని పట్టుకొని అతని చేతిలో ఉన్న బ్యాగును తనిఖీ చేయగా ఆ బ్యాగులోఅక్రమంగా (10 ) కేజీల ఎండు గంజాయి ఉంది. ఆ గంజాయిని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి, కోర్టులో చార్జీషీట ధాఖలు చేయగా, అట్టి కేసును విచారించిన న్యాయమూర్తి నిందితుడిపై నేరం రుజువు కావడంతో పై పైవిధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జమ్ముల శరత్ కుమార్ రెడ్డి వాదనలు వినిపించగా, కోర్టు కానిస్టేబుల్ ఎం. వెంకయ్య, హోంగార్డు యం.డి ఆయుబ్ లు సహకరించారు.

## రిటైర్డ్ పోస్టల్ ఉద్యోగి మృతి

దుమ్ముగూడెం .ప్రభాతవార్త



సబ్ పోస్ట్ ఆఫీస్ లో ఎన్నో సంవత్సరాలు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి పదవి విరమణ చేసిన దుమ్ముగూడెం గ్రామానికి చెందిన పోస్టల్ రిటైర్డ్ ఉద్యోగి సుంకర భూషణరావు (76) అనారోగ్యంతో గురువారం ఖమ్మంలో మృతి చెందాడు తపాలా శాఖలో పనిచేసే సమయం లో అధికారులతో పాటు ప్రజల్లో కూడా మంచి పేరును సంపాదించాడు పదవి విరమణ పొందిన భూషణరావు కొన్ని సంవత్సరాలుగా ఖమ్మంలో స్థిరపడ్డాడు కొన్ని రోజులగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ గురు వారం మృతి చెందాడు అతని మృతి పట్ల పలువురు పోస్టల్ శాఖ సిబ్బంది దుమ్ముగూడెం గ్రామ ప్రజల తో పాటు పరిసర గ్రామాల ప్రజలు దిగ్భ్రాంతి ని వ్యక్తం చేశారు అందరితో కలివిడిగా మాట్లాడుతూ అందరి యోగ క్షేమాలు అడుగుతూ సరదాగా ఉండే భూషణ్ రావు మృతి పట్ల ఆయన కుటుంబానికి సానుభూతిని సంతాపాన్ని తెలిపారు

### ఇంటి నుంచే యూరియా బుక్ చేసుకునే మొబైల్ యాప్

తల్లాడ, డిసెంబర్ 18, ప్రభాతవార్త

రబీ సీజన్‌లో యూరియా కోసం అనవసర రద్దీ, ఆందోళన నివారించేందుకు తెలంగాణ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇంటి నుంచే యూరియా బుకింగ్ చేసుకునే మొబైల్ యాప్‌ను ప్రవేశపెడుతున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి. తాజుద్దీన్ తెలిపారు. ఈ నెల నుండి ఈ యాప్ ప్రారంభం కానుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా రైతులు సమీప డీలర్ల వద్ద, జిల్లా వ్యాప్తంగా యూరియా లభ్యతను తెలుసుకోవచ్చున్నారు. అవసరమైన యూరియా పరిమాణాన్ని ముందుగానే బుక్ చేసి, అనుకూలమైన డీలర్‌ను ఎంపిక చేసుకునే సౌకర్యం కల్పించబడుతుందన్నారు. ఏమైనా సమస్యలుంటే వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా లేదా ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ ద్వారా సహాయ పొందవచ్చని ఏఓ తెలిపారు.

## తల్లాడ మేజర్ పంచాయతీ సర్పంచ్‌గా పెరిక నాగేశ్వరరావు ఎన్నిక

### తల్లాడలో పట్టు సాధించిన బీఆర్ఎస్

తల్లాడ, డిసెంబర్ 18, ప్రభాతవార్త



తల్లాడ మేజర్ పంచాయితీ సర్పంచ్‌గా పెరిక నాగేశ్వరరావు ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీకు చెందిన సీనియర్ నాయకులు దగ్గుల రఘుపతిరెడ్డిపై 777 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తల్లాడ పంచాయితీలో 14 వార్డులకు గాను బీఆర్ఎస్ టిడిపితో పొత్తు పెట్టుకుని సంచలన విజయం నమోదు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ 4 వార్డులు, బీఆర్ఎస్ 5, టిడిపి 3, బిజేపి అభ్యర్థి, స్వతంత్ర అభ్యర్థి ఒకరు విజయం సాధించారు. తల్లాడ గ్రామపంచాయితీ స్థానం తల్లాడ ఓసి కు రిజర్వ్ కాగా, మొదట్లో కాంగ్రెస్ బీఆర్ఎస్ నుండి ఓసీలే పోటీ చేస్తారని ఊహించగా కాంగ్రెస్ నుండి దగ్గుల రఘుపతిరెడ్డి, బీఆర్ఎస్ నుండి బిసి సంఘం నాయకుడు, వాటర్ ప్లాంట్ యజమాని అయిన పెరిక నాగేశ్వరరావు బరిలో నిలిచారు. మొదటి నుంచి పోటీ ఆశక్తి కరంగా మారగా, రాను రాను ఇద్దరి మధ్య పోటీ ఎవరు గెలిచినా 100 నుంచి 150 ఓట్ల తేడాతో గెలుస్తారనే చర్చ సాగుతుండగా మూడు రోజులు కాంగ్రెస్ అభ్యర్థికి, 2 రోజులు బీఆర్ఎస్ అభ్యర్థికి పంచా యితీ సానుకూలంగా మారగా, బుధవారం జరిగిన ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు ఆశక్తికరంగా మారగా, చివరకు కాంగ్రెస్ అభ్యర్థిపై బీఆర్ఎస్ అభ్యర్థి నాగేశ్వరరావు సంచలన విజయం సాధించారు. పెరిక నాగేశ్వరరావు బీఆర్ఎస్ ప్రభుత్వంలో నీలాద్రి ఆలయ కమిటీ డైరెక్టర్‌గా పనిచేశారు. ప్రత్యక్ష రాజకీయాల్లో తల్లాడ పంచాయితీలో వార్డు మెంబర్‌కు కూడా పోటీ చేయకుండా తల్లాడ మేజర్ పంచాయితీ సర్పంచ్‌గా గెలవడం ఆయన వ్యవహార శైలి ప్రజలతో సమన్వయంగా ఉండటం వల్లే సాధ్యమైందని చెప్పవచ్చు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాకముందు కాంగ్రెస్ పార్టీ అభిమానిగా ఉండగా, బీఆర్ఎస్‌లో తన పరిధికి మించి రాజకీయాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్న సంఘటనలు కూడా తక్కువే. స్థానిక సంస్థల నోటిఫికేషన్‌లో తల్లాడ బీసీకు రాగా, బీఆర్ఎస్ నుండి నాగేశ్వరరావు పేరు వినిపించగా, కాంగ్రెస్ నుండి ప్రముఖ మద్యం వ్యాపారి షేక్ భాషా పోటీ చేస్తారనే ప్రచారం రాగా ఇద్దరు మంచి స్నేహితులు కావడంతో ఓ దశలో బరిలో ఉంటే ఎలా ఉం టుందో తన మిత్రుడి సలహాలు తీసుకున్నట్లు తెలిసింది. కొంత మంది రిజర్వే షన్లపై కోర్టుకు వెళ్ళడంతో 2019 రిజర్వేషన్‌ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించుకోవాలని కోర్టు ఆదేశించడంతో తల్లాడ ఓసీ జనరల్‌కు రాగా, బీఆర్ఎస్ నాయకులు పోటీపై నిరాశ కనబరచడంతో బీసీ వర్గానికి చెందిన చిన్నబ్బాయ్‌కు కలిసి వచ్చే వాడికి, నడిసొచ్చే కొడుకు అన్న చందంగా 8 వేల జనాభాకు ప్రాతినిధ్యం కలిగిన తల్లాడ పంచాయితీకి సర్పంచ్‌గా పోటీ చేయడం అది 58 సంవత్సరాల ఉద్యోగం, పదవీ విరమణ అనంతరం 28 ఏళ్ళ నుండి రాజకీయాల్లో ఓటమి లేని సీనియర్ కాంగ్రెస్ నాయకులు దగ్గుల రఘుపతిరెడ్డిపై పోటీచేసి విజయం సాధించడం నాగేశ్వరరావుకు సాహసోపేతమైన నిర్ణయమే అయినా పట్టు వదలని విక్రమార్కుడిలా ప్రజల్లోకి వెళ్ళి ఎన్నికల్లో విజేతగా నిలిచి తల్లాడ పంచాయితీలో బీఆర్ఎస్ ప్రతిష్ఠ పెంచేలా చేసిన కృషి ఫలించిందని చెప్పవచ్చు. చిన్నబ్బాయ్‌ను పలువురు నాయకులు గురువారం స్వీట్లు తినిపించి, శుభాకాంక్షలు తెలిపారు.

## కామేపల్లి ఉప సర్పంచ్ గా నాగమణి

కామేపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:



కామేపల్లి పంచాయతీ ఉప సర్పంచ్ గా అజ్మీర నాగమణి గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక పంచాయతీ కార్యా లయంలో రిటర్నింగ్ ఆఫీసర్ గుగులోత్ వెంకట్, పంచాయతీ కార్యదర్శి నరసింహ ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు ఎన్ని క ప్రక్రియను నిర్వహించారు. వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీకి చెందిన మొదటి వార్డు సభ్యురాలు అజ్మీర నాగమణి ని ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఎన్నికైన నాగమణికి ఎంపీడీవో జీ.రవీందర్, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట్ ధ్రువీ కరణ పత్రం ను అందజేశారు. ఉప సర్పం చ్ గా ఎన్నికైన నాగమణిని సర్పంచ్ అజ్మీ ర బుల్లి హరి నాయక్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామస్తులు, వివిధ రాజకీయ పక్షాల శ్రేణులు అభినందించా రు. పంచాయతీ అభివృద్ధికి, ప్రజలకు మె రుగైన మౌలిక సదుపాయాలు కల్పించేం దుకు తమ వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఉప సర్పంచ్ గా ఎన్నికైన నాగమణి ఈ సందర్భంగా స్పష్టం చేశా రు. తమకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## 17 శాతం తేమ వచ్చేవరకు ఆరబెట్టాలి

కామేపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

వ్యవసాయ విస్తరణ అధికారి పి.వేదిత గురువారం మండల పరిధిలోని జోగ్గూడెం తదితర గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. రైతులు ఆరబెట్టిన వరి ధాన్యమును పరిశీలించారు. ఏవో బి.తారా దేవి సూచనల మేరకు ధాన్యాన్ని పరిశీ లించారు. అనంతరం రైతులకు పలు సూ చన చేశారు. ధాన్యాన్ని తూర్పారపట్టుకుని, కనీస నాణ్యత ప్రమాణాలు పాటించి 17 శాతం తేమ వచ్చేవరకు ఆరబెట్టాలన్నా రు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ము కోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్ర మంలో సెర్ప్ సిసి, రైతులు జరపల రవీం దర్, ఉదయ్, రాందాస్ తదితరులు పాల్గొ న్నారు.

## మైనర్ బాలికపై హత్యాచారం. ఫొక్సో కేసు నమోదు

.పినపాక, ప్రభాతవార్త, డిసెంబర్ 18.

మండల పరిధిలోని ఓ పాఠశాలలో చదువుతున్న మైనర్ బాలిక పై హత్యాచారం జరిగినట్లు బాలిక తల్లిదండ్రులు స్థానిక ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఓ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న 15 ఏళ్ల మైనర్ బాలిక పై లైంగిక దాడి చేసినట్లు, ఆలస్యంగా బాలిక తల్లికి తెలియడంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందన్నారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వ్యక్తి పై ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ వర్స మంగమ్మ

**బూర్గంపహాడ్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:**

ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన మండల పరిధిలోని ఉప్పుసాక సర్పంచ్ వర్స మంగమ్మ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆమెను పరిచయం చేశారు. ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించారు. సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరే విధంగా కృషి చేయాలని గ్రామ అభివృద్ధికి కావలసిన నిధులను సమకూర్చుకుంటూ గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ



మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ్ గాంధీ,భజన ప్రసాద్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం పిహెచ్‌సిలో సిబ్బంది శ్రమదానం

**దుమ్ముగూడెం .ప్రభాతవార్త :**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ సూచనల మేరకు దుమ్ముగూడెం పిహెచ్సి లో పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ రుక్మాకర్ రెడ్డి



ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం శ్రమదానం నిర్వహించారు ఆసుపత్రి ఆవరణలో చెత్తాచెదారం పిచ్చి మొక్కలను తొలగించారు అందరూ కలిసి అక్కడే వంట వార్పు నిర్వహించి సహపంక్తి భోజనాలు చేశారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పి హెచ్ సి వైద్య సిబ్బంది హెల్త్ సూపర్వైజర్లు హెల్త్ అసిస్టెంట్లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# బాబా ఆలయంలో నూతన సర్పంచ్‌ల ప్రత్యేక పూజలు

**సారపాక, డిసెంబర్ 19, ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక లోని శ్రీశ్రీశ్రీ శిరిడి పుష్కర ద్వారకా సాయిబాబా వారి మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. కోయగూడెం సర్పంచ్ కుంజా కొండమ్మ ,తాళగుమ్మూరు సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ,నూతన సర్పంచులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద ఆశీర్వాదం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులు మాట్లాడుతూ బాబా అనుగ్రహంతో ప్రజలకు సేవ చేసే అవకాశం లభించిందని, మమ్మల్ని గెలిపించిన ప్రజలకు ఎప్పుడూ అండగా



ఉంటామన్నారు,.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సర్పంచులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా అన్నప్రసాద వితరణ కు మారం నిఖిల్ రెడ్డి ప్రీతి దంపతులు సహకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సనాతన ధర్మం ఆధ్యాత్మికతపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

**- పరశురాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు**

**ముత్తవరపు రాజశేఖర్**

**సారపాక, డిసెంబర్ 19, ప్రభాతవార్త:**

సనాతన ధర్మం పురాణాలు ఆధ్యాత్మికత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని పరశురాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ అన్నారు. శ్రీ గాయత్రి జ్యోతిష్య కేంద్రం ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకులు దేవులపల్లి సాయికిరణ్ శర్మ సోషల్ మీడియాలో కిడ్స్ పోటీలు గత రెండు నెలల నుండి నిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి సారపాక లోని వాసవి కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్ నందు గురువారం బహుమతులు ప్రధానం చేశారు. టర్మ్ ఫోర్ లో నిర్వహించిన క్విజ్ పోటీలలో మొదటి బహుమతి యాదవుల అనిత రెండవ బహుమతి భానుచందర్ మూడవ బహుమతి ఆకుమల లక్ష్మి గెలుచుకున్నారు



వారికి బహుమతులు ప్రధానం చేశారు. 60 కి పైగా మార్కులు వచ్చిన వారికి ప్రత్యేక బహుమతులు అందించారు. పోటీల్లో పాల్గొని 40 కి పైగా మార్కులు వచ్చిన వారికి దేవుని ఫోటో ప్రశంసా పత్రం అందించారు. అనంతరం మరోసారి లైవ్ క్విజ్ ఏర్పాటు చేశారు లైవ్ కేసులో గెలుపొందిన పదిమందికి ప్రత్యేక బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో కళ్యాణ్ ,గోవర్ధన్, ప్రమీల ,భవాని, లక్ష్మి ,ఇందు, అనిత ,వేనీల, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సారపాక సర్పంచ్ ఉప సర్పంచ్లకు ఘన సన్మానం


**సారపాక ,ప్రభాతవార్త:** సారపాక గ్రామపంచాయతీ పరిధిలో మూడో వార్డులో ఇటీవల నూతనంగా ఎన్నికైన వాటి సభ్యురాలు భాలి కనక రత్నం, శ్రీహరి దంపతుల ఆధ్వర్యంలో సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్, ఉప సర్పంచ్ కన్నదారి రమేష్ లను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సన్మానం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి, టిఎన్టియుసి అధ్యక్షులు హరిప్రసాద్, గోనె దారుగా, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన సర్పంచ్, ఉప సర్పంచ్

సారపాక గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్ ఉపసర్పంచ్ కన్నదారి రమేష్ లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని



నియోజకవర్గ శాసనసభ్యులు పరిచయం చేశారు. ఇరువురిని మంత్రి శాలువాతో ఘనంగా సన్మానించారు. మేజర్ గ్రామపంచాయతీ మీ అభివృద్ధిలో నిలవాలని ప్రజలకు జవాబుదారీగా ఉంటూ గ్రామపంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. ఐటీసీ సిఎస్ఆర్ నిధులను అభివృద్ధి పనులకు వినియోగించి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# భద్రాచలంలో శాంతిభద్రతలను పరిరక్షించాలి...

**- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి.సీతాలక్ష్మి**

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త:**



గంజాయి మద్యం మత్తుకు యువత బానిసలుగా మారి విచక్షతను కోల్పోయి దాడులు హత్యలు చేస్తూ స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని భద్రాచలంలో రోజురోజుకీ గాడి తప్పుతున్న శాంతి భద్రతలను కాపాడాల్సిందే బాధ్యత పోలీస్ అధికారులపై ఉందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక చందర్రావు భవనంలో జరిగిన ఐద్వా పట్టణ కమిటీ సమావేశానికి నాదెళ్ల లీలావతి అధ్యక్షత వహించగా డి సీతాలక్ష్మి పాల్గొని మాట్లాడారు. పట్టణ వ్యాప్తంగా ప్రతి వీధిలో బెల్ట్ షాపులలో మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని ఆరోపించారు. గంజాయి కట్టడి చేయడంలో కూడా అధికారులు విఫలమవుతున్నారని అన్నారు. ఒక సంవత్సర కాలంలోనే మూడు హత్యలు జరిగాయి అంటే భద్రాచలంలో శాంతిభద్రతలు ఏ స్థాయిలో దిగజారి పోయాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని శివారు కాలనీలలో ఇటువంటి విపత్కర పరిస్థితులు మరింతగా పెరిగిపోతున్నాయని మహిళలు యువతులు సాయంత్రం ఏడు గంటలకు దాటితే బయటికి వెళ్లే పరిస్థితి కూడా ఉండటం లేదని ఆమె అన్నారు. వెంటనే పోలీసు ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని పట్టణ వ్యాప్తంగా పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని శాంతిభద్రతను పరిరక్షించాలని కోరారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి పూర్ణిమ గౌతమి నాయకులు సుబ్బలక్ష్మి రాధా నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ ,ఉప సర్పంచ్

**బూర్గంపహాడ్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ మేజర్ గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మంద నాగరాజు ఉపసర్పంచ్ గుండె వెంకన్నలు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు వారిని పరిచయం చేశారు.ఈ సందర్భంగా ఇరువురిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పథకాలు ప్రతి గడపకు చేరేలా గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టాలని మంచి సర్పంచ్ ఉప సర్పంచ్ గా పేరు తెచ్చుకోవాలని సూచించారు. భజన ప్రసాద్, మాజీ జెడ్పిటిసి విజయ్ గాంధీ, ఆర్ పి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్లు వెంటనే ఇవ్వాలి

## సిపిఎం

**నల్గొండ టౌన్ డిసెంబర్ 18, ప్రభాతవార్త:** కొత్తగా పెన్షన్లు మంజూరు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పేదలను ఆదుకోవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పట్టణ కమిటీ సమావేశం సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా కొత్తగా పెన్షన్లు ఇవ్వకపోవడంతో వితంతువులు వికలాంగులు కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్న వారికి వెంటనే కొత్త పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా చేయుత పెన్షన్లు రెండు నుంచి నాలుగు వేలకు, వికలాంగుల పెన్షన్లు నాలుగు నుంచి 6000 వరకు పెంచుతామని ప్రకటించి రెండు సంవత్సరాలు పూర్తయిన నేటికీ పెంచకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. వెంటనే పెన్షన్లు పెంచాలని వృద్ధులు వికలాంగులకు వితంతువులు వృత్తిదారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. పెన్షన్లు ఇచ్చే పోస్ట్ ఆఫీస్ దగ్గర సదుపాయాలు లేక వృద్ధులు వికలాంగులు వర్షానికి తడుస్తూ ఎండకు ఎండుతూ చలికి



వణుకుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్లు ఇచ్చే పోస్ట్ ఆఫీస్ దగ్గర టెంట్లు, కుర్చీలు, మంచినీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వం కొత్త పెన్షన్లు మంజూరు చేస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు పెంచుతూ ప్రభుత్వం ప్రకటించాలని లేనియెడల పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో వార్డులలో పెన్షన్ కు అర్హత కలిగిన పేదలందరినీ సమీకరించి త్వరలో మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం డి సలీం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అవుట రవీందర్, దండెంపల్లి సరోజ, గాదె నరసింహ, గుండాల నరేష్ ,అద్దంకి నరసింహ, గంజి నాగరాజు, కన్నెకంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మారయ్య మృతి పట్ల సంతాపం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 18** నార్కెట్పల్లి మండలంలోని జువ్విగూడెం (వెంకటేశ్వర్ల బాయి) గ్రామ సర్పంచ్ చింత అనిల్ పెద్దనాన్న చింత మారయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందారు. నార్కెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురకంటి జాన్ రెడ్డి,వార్డు సభ్యులు అలుగుబెల్లి రవీందర్ రెడ్డి,అలుగుబెల్లి సాయి రెడ్డి,కోనేటి వెంకన్న, పులిగిల్ల రవి, చింత నరసింహ,చింత జానీ తదితరులు పాల్గొన్నారు.

# లెప్రసీ పెండింగ్ బిల్లులు, యూనిఫాంల విడుదల చేయాలి

## డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ కు వినతి



**నల్గొండ టౌన్ డిసెంబర్ 18, ప్రభాతవార్త:** నల్లగొండలో డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ బిఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, శ్రమ శక్తి అవార్డు గ్రహీత సిలివేరు ప్రభాకర్ బిఆర్టీయూ ఆశాల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు సింగం రేణుక ఆధ్వర్యంలో కలిసి లెప్రసి పెండింగ్ బిల్లుల విడుదల గురించి, పెండింగ్ యూనిఫాంల విడుదల గురించి, జాబ్ చార్ట్ ప్రకారం పనులు చేయించాలని ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ.. పై సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుజాత, జ్యోతి, ప్రమీల, సావిత్ర, పద్మ, లలిత, నీలావతి, శోభారాణి, శ్రీలత, దనమ్మ, స్వప్న, జ్యోతి, శ్రీలత, అనిత, అనసూయ, అలీఫా తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడి కుటుంబానికి నష్టపరిహారం అందించాలి

**కట్టంగూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త,**



కట్టంగూర్ మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు సున్నపు సైదులు మృతిచెందిన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కొవ్వాకుల రాంబాబు, ఉపసర్పంచ్ నీలం సాయిలు, కల్లు గీత సంఘం జిల్లా కమిటీ సభ్యులు గుడుగుంట్ల బుచ్చిరాములు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మృతి చెందిన గీత కార్మికుడి కుటుంబానికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ప్రకటించి ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూరు గౌడ సంఘం మండల కోశాధికారి నీలం అంజయ్య, అనంతుల ప్రభాకర్, నీలం వెంకటేశ్వర్లు, చెవుగోని సాయిలు, అనంతల జానయ్య, కుక్కడపు రవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

## ఉలుపాల స్వప్న శేఖర్



**చింతపల్లి డిసెంబర్ 18 ప్రభాత వార్త:** గ్రామ ప్రజలందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తీదేడు గ్రామ నూతన సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు..గురువారం ఆమె ఒక ప్రకటనను విడుదల చేసారు. 460 ఓట్ల మేజారిటితో అఖండ విజయాన్ని అందించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..గ్రామ ప్రజలందరికి అందు బాటులో ఉండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఫథకాల అమలు విషయంలో పక్షపాతం లేకుండా వ్యవహరిస్తమన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రజలందరి సహాకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తమని పేర్కొన్నారు. తనకు ఓటేసి గెలిపించిన గ్రామ ప్రజలకు,తనకు సహాకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# బిజెపి కార్యాలయాలపై కాంగ్రెస్ దాడులపై ఖండన

**చిట్యాల, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ కార్యాలయాలపై రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ దాడులు చేయడం భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకుడు చికిలం మెట్ల అశోక్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ దాడులను ప్రజా స్వామ్య వాదులు అందరూ ఖండించాలని ఒక ప్రకటనలో కోరారు. ఉపాధి హామీ పథకానికి ఉన్న మహాత్మా గాంధీ పేరును గాంధీజీ కలలుగన్న రామ రాజ్యం కోసమే వీ బీ జీ రాంజీ పేరును మార్చడం జరిగిందని ఈ పేరు మార్పుపై ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతం సరికాదని అన్నారు.

# యాదమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మేకల



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 18** నార్కెట్పల్లి మండలం చెరువుగట్టు గ్రామానికి చెందిన మందుల యాదమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందారు. చెరువుగట్టు మాజీ ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, వార్డు సభ్యులు ఖమ్మంపాటి వెంకటయ్యతో కలిసి ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళు లర్పించిన వారిలో రేగటి వెంకటరెడ్డి,బాలం బిక్షం, గుంటి నరేష్, చీర మల్లేష్, మచ్చ లింగయ్య,మేకల కరుణాకర్ రెడ్డి, మల్ల శంకర్, వనం శంకర్, కట్ట బిక్షం, దాసోజు హరీష్, మోటే నాగరాజు, వనం రామలింగయ్య, వనం మోహన్ బాబు తదితరులున్నారు.

# భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

## నేడు అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చన



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 18** గోదా రంగనాయక స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన ధనుర్మాస ఉత్సవాలు మండలంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. బుధవారం నుండి ప్రారంభమైన ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు తెల్లవారుజామునే స్వామి వారి సన్నిధిలో తిరుప్పావై పాశుర పారన సేవ,విష్ణు సహస్రనామాలు, లక్ష్మీ సహస్రనామాలు, గోవింద నామాలు ఆలపిస్తూ భక్తులు స్వామి అమ్మవార్లను కొలుచుకుంటున్నారు. 30 రోజులు కొనసాగేటువంటి ఉత్సవాలు గోదా రంగనాయక స్వామి వార్ల కళ్యాణ మహోత్సవంతో ముగుస్తాయి. ప్రతిరోజు నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం గోదాదేవి ( ఆండాళ్) అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చన నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ విశాలాక్షమి దంపతులు తెలిపారు. భక్తులు ప్రత్యేకంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.


# మిత్రపక్షాల ఐక్యత వర్ధిల్లాలి: సీపీఐ

**చింతపల్లి డిసెంబర్ 18 ప్రభాత వార్త :**



పంచాయతీ ఎన్నికల్లో మిత్రపక్షాల ఐక్యతతోనే విజయం సాధ్యమైందని సీపీఐ సీనియర్ నాయకులు ఇద్ది రాములు పేర్కొన్నారు. చింతపల్లి నూతన సర్పంచ్ గా గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి కాసారపు శ్వేత శ్రీనివాస్ లను గురువారం వారి నివాసంలో సీపీఐ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్వేత మాట్లాడుతూ నామీద నమ్మకం ఉంచి నన్ను సర్పంచ్ గా గెలిపించిన చింతపల్లి గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో చింతపల్లి గ్రామ సీపీఐ పార్టీ సభ్యులు షేక్ శంశోద్దిన్, ఎండి జావీద్, సిహెచ్ ప్రవీణ్ తదితరులు వున్నారు

# కేటీఆర్ ను సన్మానించిన చిరుమర్తి




**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 18** తెలంగాణ రాష్ట్రంలో మూడు దశలలో పూర్తయిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన ప్రజా ప్రతినిధులకు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన నూతన సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను శాలువా కప్పి సన్మానించారు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.

## కాంగ్రెస్ సర్పంచ్‌లకు సన్మానం...

చుంచుపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

స్థానిక మంత్రి పొంగులేటి క్యాంపుకార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన జిల్లాలోని సర్పంచ్, ఉపసర్పంచ్లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇటీవల ఎన్.కె.నగర్ (బాధవత్ తండా) ఉపసర్పంచ్ గా ఎన్నికైన మిడిదొడ్డి లక్షి ్మ ని మంత్రి పొంగులేటి శ్రీనన్న సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ నియోజకవర్గల సర్పంచ్, ఉపసర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.






## మద్యం మత్తులో యువకులు వీరంగం..

- పెట్రోల్ బంక్‌లో దాడి చేసిన ఇద్దరు యువకులు అరెస్ట్
- అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు...
- రిమాండ్‌కు తరలించిన సిఐ కరుణాకర్

కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:



పెట్రోల్ బంకులో సిబ్బంది పై దాడి చేసిన ఇద్దరు యువకులను కొత్తగూడెం వన్ టౌన్ సిఐ కరుణాకర్ అరెస్టు చేసి గురువారం రిమాండ్ కు తరలించారు. బుధవారం తెల్లవారుజామున కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని ఓ పెట్రోల్ బంక్ లో ఇద్దరు యువకులు పెట్రోల్ కొట్టించుకునేందుకు వచ్చారు. మద్యం మత్తులో ఉండి పెట్రోల్ కొట్టించుకున్న అనంతరం ఆ ఇద్దరు యువకులు డబ్బులు లేవంటూ సిబ్బందిపై వాగ్విద్వాదానికి దిగి బంకులో పనిచేస్తున్న వ్యక్తిపై దాడి చేశారు. దీంతో ఆ బంకులో పనిచేసే బాధితుడు దొండపాటి సతీష్ వన్ టౌన్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు సీసీటీవీ ఫుటేజెస్,స్థానికులను విచారించి కొత్తగూడెంకు చెందిన మాతురు రాజీవ్, కుసుమరాజుల అభిలాష్ అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు సిఐ కరుణాకర్ తెలిపారు. శాంతి భద్రతలకు విగాతం కలిగించేలా ఇలాంటి దాడులకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పోలీస్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. ఏటువంటి అసాంఘిక కార్యక్రమాలు, చట్టవిరుద్ధంగా జరుగుతున్నవి తమ దృష్టికి వచ్చిన నేరుగా 100 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సిఐ కోరారు.

## జి రామ్ జి వద్దు...
## ఎంజిఎన్‌ఆర్‌ఈజిఈఎస్ ముద్దు...

- కొత్త చట్టాన్ని రద్దు చేయాలని దేశవ్యాప్తంగా ఆందోళనలు
- కొత్త బిల్లు కాపీల దగ్ధం...

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:





మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రతో కేంద్ర ప్రభుత్వం కొత్తగా జి రామ్ జి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు. గురువారం నాడు జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొత్త బిల్లు కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... మోడీ ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ను రద్దు చేసి, 2025 పేరుతో 197 బిల్లును తెచ్చి హడావుడిగా చట్టం చేయడాన్ని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు, ఈ కొత్త చట్టం వల్ల ఉపాధి హామీ చట్టం తల లేని మొండంగా తయారు అవుతుంది ఆవేదన వ్యక్తంచేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వికసిత్ భారత్ 2047 లో భాగం చేస్తూ గ్యారంటీ రోజగార్ మరియు అజీవిక మిషన్ (గ్రామీణ) వీబీ జి రామ్ జి 2025 గా మార్పు చేయడం కార్పోరేట్ సంస్థల ప్రయోజనం కోసమేనని విమర్శించారు, పార్లమెంటు లో చర్చ జరగకుండా, ఏకపక్షంగా బిల్లు ఆమోదించడాన్ని తీవ్రంగా ఖండించారు, ఆరెస్సెస్ ఎజెండాలో భాగంగా మహాత్మా గాంధీ పేరును కేంద్ర ప్రభుత్వం తొలగించిందన్నారు, 200 రోజుల పని దినాలు కల్పించాలని, 600 రూపాయల వేతనం ఇవ్వాలని పేదలు డిమాండ్ చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం అసలుకే ఎసరు పెట్టిందన్నారు, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు దొరక్క వ్యవసాయ కార్మికులు పట్టణాలకు వలస పోతున్నారన్నారు, ఉపాధి హామీ పని కొన్ని కోట్లమంది వ్యవసాయ కార్మికులకు జీవనోపాధి కల్పిస్తుందన్నారు, 90 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా 60 శాతానికి తగ్గించుకోవడం, పని దినాలు తగ్గించడం కోసమే కొత్త చట్టం తెచ్చారన్నారు, రాష్ట్ర ప్రభుత్వాలపై భారాన్ని మోపే ఈ చట్టాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు, కేంద్ర ప్రభుత్వం వెంటనే కొత్త చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు, జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, నాయకులు కోట బాలక్రిష్ణ, సిద్దెల రాములు, సోల్తి రఘు, నర్సింహారావు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## మండేను పరామర్శించిన మంత్రి పొంగులేటి...

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:



కొత్తగూడెం సొసైటీ అధ్యక్షుడు మండే వీర హనుమంతరావు మాతృమూర్తి మండే సీతమ్మ మృతిచెందారని తెలుసుకొని గురువారం వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. ఈ యొక్క కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీపీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, టిపిసిసి నెంబర్ నాగ సీతారాములు గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి ఊకంటి గోపాలరావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగం పిచ్చి రెడ్డి అబిద్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది.

## పాల్వంచ మండలంలో విజయం సాధించిన సర్పంచ్‌లకు సన్మానం...

పాల్వంచ టౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:



ఇటీవల పంచాయతీలకు జరిగిన ఎన్నికల్లో పాల్వంచ మండలం నుండి విజయం సాధించిన 17 మంది సర్పంచ్, ఉప సర్పంచ్ లను రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఘనంగా సన్మానించారు. విద్యానగర్ లోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని కొత్తగూడెం, ఇల్లందు, పినపాక, భద్రాచలం, అశ్వారావుపేట నియోజకవర్గాలకు చెందిన విజయం సాదించిన సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గం లోని పాల్వంచ మండలానికి చెందిన ..కొత్త సూరారం, పాత సూరారం, పాండురంగాపురం తండా, యానంబైలు, కిన్నెరసాని, పుల్లయి గూడెం, లక్ష్మదేవి పల్లి (వీ), ఉల్వనూరు, బంజరు, జగన్నాధపురం, చంద్రాల గూడెం, మల్లారం, నారాయణ రావు పేట, శీది కాలనీ, నాగరం, బసవతారకకాలనీ, తోగ్గూడెం, ఇల్లందుల పాడు తండా, మొత్తం 17 పంచాయతీల సర్పంచ్ లను పొంగులేటి శాలువా బొకే లతో సన్మానించి స్వీట్లు పెట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, శాసన సభ్యులు, పాల్గొన్నారు.



## భద్రాచలం పంచాయతీకి ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌లు అభినందించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ టౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే అత్యధిక ఓట్లు గల భద్రాచలం మేజర్ పంచాయితీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పూనెం కృష్ణ, ఉపసర్పంచ్ రత్నం కవిత లతో పాటు వార్డు సభ్యులను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అభినందించారు. కొత్తగూడెం విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పంచాయతీ లకు నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ లను రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం వచ్చిన భద్రాచలం పంచాయితీ నూతన కమిటీని కొత్వాల ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం. ఎల్. సి బాలసాని లక్షి ్మ నారాయణ, భద్రాచలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుడగం శ్రీనివాస్, సరెళ్ళ నరేష్, చింతిర్యాల రవి కుమార్, రత్నం రమాకాంత్.. తదితరులు పాల్గొన్నారు.



# సెల్ ఫోన్‌లోనే యూరియా బుకింగ్

## : అధికారులకు ఎరువుల డీలర్లకు అవగాహన

**చిట్యాల, డిసెంబర్ 18, ప్రభాతవార్త** తెలంగాణ ప్రభుత్వం రైతుకు యూరియా కొరత మరియు క్యూలైన్లను తప్పించడం కోసం సరికొత్త యాప్ ను ప్రవేశపెట్టింది. ఇట్టి యాప్ పై మండల వ్యవసాయ అధికారులు ఎరువులు డీలర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈనెల 20 నుంచి రైతులు యూరియా కొనుగోలు చేయడానికి దానికి సంబంధించిన యాప్ డౌన్లోడ్ చేసుకుని బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. ఆప్ లో రైతు తన పట్టాదార్ పాస్ పుస్తకం నెంబర్ నమోదు చేయగానే లింక్ పైన ఫోన్ నెంబర్ కి ఓటిపి వస్తుంది నమోదు చేసిన వెంటనే రైతుకు చెందిన భూమి విస్తీర్ణం సాగుచేసిన పంటకు ఆధారంగా ఎన్ని యూరియా భాష లభ్యమవుతాయేమో తెలుస్తుంది. రైతులు ఈ యాప్ ద్వారా అధిక యూరియా డీలర్లు సహకార సంఘాలు నమోదు చేసుకొనీ యూరియా కొనుగోలు చేసుకోవచ్చు. ప్రతి బుకింగ్ కు ఒక బుకింగ్ వస్తుంది ఐడి మరియు ఆధార్ కార్డు తీసుకొని సంబంధిత డీలర్ దగ్గర యూరియా కొనుగోలు చేయవచ్చు దీనివలన ఎలాంటి క్యూ లైన్ కట్టడానికి అవసరం లేదు అని తెలిపారు. రైతులు ఈ యాప్ ద్వారా యూరో బుక్ చేసుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా సమీపంలోని రైతు వేయగల వద్ద వ్యవసాయ విస్తరణ అధికారం సంప్రదించవచ్చునని మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు తెలిపారు. డీలర్ వద్ద కూడా వాలంటీర్లు ఉండి యూరియా బుక్ చేసుకోవడానికి సహకరిస్తారని ఒక ఉన్న రైతుకు ఒకే విడతలో యూరియా పొందవచ్చు అని రెండు నుంచి ఐదు ఎకరాలు ఉన్నవారికి 10 ఏళ్ల వ్యాధులు రెండు విడుదల వీడియో పొందవచ్చునని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శశాంక, మనీషా, వాసుదేవ్, వీణకుమారి లతో పాటు యూరియా షాపుల డీలర్లు, సింగిల్ విండో అధికారులు పాల్గొన్నారు.






# వలసల మాటున ఒడవని దుఃఖం

## డా.బెల్లి యాదయ్య. ప్రధానాచార్యులు

**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 18** నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రోజు అర్థశాస్త్ర విభాగం నిర్వహించిన అంతర్జాతీయ వలసదారుల దినోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడిన డాక్టర్ బెల్లి యాదయ్య జీవనోపాధి కొరవడి నిరుపేదలు పట్టణాలకు నగరాలకు వలస వెళ్లి జీవన విధ్వంసానికి గురవుతున్నారని, మెరుగైన జీతభత్యాల కోసం పట్టభద్రులు విదేశాలకు వెళ్లి ఎన్నో అవమానాలను హింసను ఎదుర్కొంటున్నారని, వలసదారులది ఒడవని దుఃఖం అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. ఉపరితలంలో శ్రామికుల వలస, మేధోవలస ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహద పడినట్లు కనపడినా పేదలు విద్యావంతులు వలసదారులుగా ఆయా చోట్ల శ్రమదోపిడికి గురవుతున్నారని, ప్రభుత్వాలు వలసదారుల సమస్యల సత్వర పరిష్కారానికి విధాన రూపకల్పన చేయాలని ప్రధానాచార్యులు కోరారు. అతిథులుగా పాల్గొన్న వైస్ ప్రిన్సిపాల్ నాగు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా.శ్రీనివాసాచారి వలస దారుల సమస్యలను విద్యార్థులతో చర్చించారు.



అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు రూపొందించిన ఉత్తమ స్టడీ ప్రాజెక్టర్ సమర్పణలు ఐదింటికి ప్రధానాచార్యులు కీర్తిశేషులు బెల్లి సాయిలు స్మారక నగదు పారితోషి కాన్ని అందజేశారు కార్యక్రమానికి అర్థ శాస్త్ర అధ్యాపకురాలు కె.హరిత అనసంధానకర్తగా వ్యవహరించగా అధ్యాపకులు శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, శంకర్, రవీందర్, శివశంకర్, ఉపేందర్, సుభాషిణి, కార్యా లయ సిబ్బంది వెంకన్న, సుదర్శన్, కార్తీక్ విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

# షైన్ హై స్కూల్‌లో చిన్నారులతో ముచ్చట్లు కార్యక్రమం నిర్వహించిన ఖమ్మం శిశు సంక్షేమ శాఖ...



**బోనకల్, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన చిన్నారులతో ముచ్చట్లు అనే కార్యక్రమాన్ని ఈరోజు షైన్ హై స్కూల్ లో నిర్వహించారు.. ఈ మోటివేషన్ కార్యక్రమాన్ని శ్రీమతి స్రవంతి నిర్వహించారు.. ఈ కార్యక్రమం లో శ్రీమతి స్రవంతి బాల్య వివాహాలు, మంచి స్పర్శ, చెడు స్పర్శ, మాదక ద్రవ్యాలు, ఆన్లైన్ వేధింపులు, లైంగిక వేధింపులు, అక్రమ రవాణా వంటి విషయాల గురించి, వాటివల్ల నష్టాల గురించి, ప్రస్తుతం జరుగుతున్న ప్రమాదాల గురించి చక్కగా వివరించడం జరిగింది. ఇలాంటి వాటికి బానిస అవ్వకూడదు అని, ప్రమాదం వచ్చినప్పుడు చురుగ్గా ఎలా వ్యవహరించాలి అనే విషయాల గురించి మాట్లాడారు... ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సర్ పాషా మాట్లాడుతూ, ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి, ఖమ్మం జిల్లా శిశు సంక్షేమ శాఖ కి, స్రవంతి గారికి ధన్యవాదములు తెలిపారు... ఈ కార్యక్రమం లో డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ అయిటిపాముల శ్వేత, అడ్మినిస్ట్రేషన్ పుచ్చకాయల నాగేశ్వరావు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజాన్ని మరింత మానవీకరించడమే అభివృద్ధి

## కేఎల్ రెడ్డి మెమోరియల్ లెక్చర్‌లో ఆచార్య బలరాములు చిన్నాల



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 18** ప్రముఖ జర్నలిస్టు, తెలంగాణ స్వాప్నికుడు కంచర్ల లక్ష్మారెడ్డి స్మారకార్థం రెండవ స్మారక ఉపన్యాసాన్ని కాకతీయ విశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యులు, సెస్ విసిటింగ్ ప్రొఫెసర్, ఆచార్య బలరాములు చిన్నాల " భారతదేశ అభివృద్ధి పథం: వికసిత్ భారత్ 2047 సాధనకు విధానపరమైన వ్యూహాలు" అనే అంశం పై ప్రసంగించారు. ఈ సందర్భంగా స్వతంత్రానంతరం అభివృద్ధి ప్రాధాన్యాయాలపై అయన మాట్లాడుతూ మానవ అనుభవాలను అర్థం చేసుకోవడమే నిజమైన విద్య అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సమస్య మూలాలు పేదరికం మరియు అసమానతలేనని వాటిని రూపుమాపే విధానాలు సమర్థవంతంగా అమలు జరిగినా నాడు సమ్మిళిత సమాజం ఏర్పడుతుందన్నారు. అంత్యోదయ, పునర్ పంపిణీ సిద్ధాంత ప్రాతిపదికన అభివృద్ధి నమూనాలు అవసర మన్నారు. పేద ప్రజలు ఏనాడైతే వ్యవస్థలపై పట్టు సాధించి, నిర్ణయాది కారాల్లో భాగస్వాములు కావడమే నిజమైన అభివృద్ధి అన్నారు. వికసిత్ భారత్ 2047 సంపూర్ణ అభివృద్ధి లక్ష్యాలతో సమ్మిళిత సమాజం కొరకు ప్రాపంచీకరణకు ప్రత్యామ్నాయంగా స్థానిక నమూనాల పై దృష్టి సారించా లన్నారు. అనంతరం కెఎల్ రెడ్డి జర్నలిస్టుగా వివిధ పత్రికల్లో జీవితాంతం తెలంగాణ కు జరుగుతున్న అన్యాయాన్ని ఎత్తిచూపుతూ, అస్తిత్వాన్ని నిలబెట్టిన విధానాన్ని వివరించారు. అనంతరం ఎంజియూ ఆర్ట్స్ మరియు సోషల్ సైన్సెస్ లో నూతనంగా చేరిన విద్యార్థులకు ఆయా విభాగాల విధానాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంగ్లీష్, తెలుగు, హిస్టరీ మరియు టూరిజం, సోషల్ వర్క్, సైకాలజీ, ఎకనామిక్స్ కోర్సుల విశిష్టత, అవకాశాలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, ఎం జి యు పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య కన్మంత రెడ్డి, నరేందర్ రెడ్డి, ఆర్ట్స్ మరియు సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, కేఎల్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంద్రారెడ్డి, ఆచార్య శ్రీనివాస్, ఆచార్య విజయబాబు, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రేమిడిచర్ల ఉప సర్పంచ్‌గా నాగిరెడ్డి సాంబశివరావు ఎన్నిక


**ప్రభాతవార్త,ఏర్రుపాలెం డిసెంబర్ 18:** మండల పరిధిలోని రేమిడిచర్ల ఉప సర్పంచ్ కు గురువారం జరిగిన ఎన్నికలో నాగిరెడ్డి సాంబశివరావును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈనెల 11వ తేదీన జరిగిన హోరహోరిగా జరిగిన ఎన్నికల్లో సాంబశివరావు కాంగ్రెస్ పార్టీ నుండి వార్డు సభ్యులుగా పోటీ చేసి విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభిమాను లుగా గ్రామంలో పార్టీ అభివృద్ధి కోసం తాను పనిచేస్తున్నానని పార్టీ తన ను గుర్తించి ఉప సర్పంచ్ గా ఎన్నిక చేసినందుకు పార్టీకి రుణపడి ఉంటాన ని తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన నా సహా చర వార్డు సభ్యులకుమండల పార్టీ నాయ కులకు, గ్రామ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కాపు వరప్రసాద్ (స్టాలిన్)కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మన్నే ఉషా శారద, ఎంపీఓ గంధం శ్రీలక్ష్మి మ్మ, సర్పంచ్ వరప్రసాద్, గ్రామ కార్యదర్శి డి వెంకటేశ్వర్లు, స్థానిక ఎస్సై రమేష్ కుమార్, పాలకమండలి సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శివాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా అయ్యప్ప స్వాముల పూజలు

**కట్టంగూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త,**

మండల కేంద్రమైన కట్టంగూర్ ఆవాస ప్రాంతమైన ఎన్టీఆర్ నగర్లోని శ్రీ శివాంజనేయ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కందుకూరి రేవంత్ కుమార్ జన్మదిన సందర్భంగా కందుకూరి యాదయ్య ఎస్ఎల్ బి సి జూనియర్ కాలేజ్ లెక్చరర్ అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గురు స్వాములు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన తోనే మానసిక ప్రశాంతత చేకూరు తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశివాంజనేయ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానం ఆలయ పూజారి నర్సింగోజు బిక్షమాచారి గురుస్వామి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి, సీనియర్ జర్నలిస్టు శేషరాజుపల్లి వీరస్వామి, చంద్రశేఖర్, శెట్టి స్వామి, గోపిశెట్టి గిరిబాబు స్వామి, సింగ శీను స్వామి, గంధమల్ల లక్ష్మీనారాయణ స్వామి, కందుకూరు ధర్మేశ్వర్, సైదులు స్వామి, నడికుడి సురేష్ స్వామి, అఖిల్ రెడ్డి, లక్ష్మీకాంత్ స్వామి, శ్రీనివాస్ రెడ్డి స్వామి, కర్నాటి నితిన్ స్వామి, వెంకన్న స్వామి, ఉయ్యాల సైదులు స్వామి, మధు స్వామి, సతీష్ స్వామి, పోలెబోయిన సైదులు స్వామి స్వామి, చిర్రబోయిన మల్లేష్ స్వామి, ముత్యాల మల్లేష్ స్వామి, సిరిగిరి లక్ష్మయ్య స్వామి, ధర్నబోయిన శేఖర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.





# ముగిసిన కంపెనీ స్థాయి క్రికెట్ పోటీలు

రుద్రంపూర్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:







సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 202526 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం రుద్రంపూర్లో గత 3 రోజులపాటు అనగా నిర్వహించిన కంపెనీ స్థాయి పురుషుల క్రికెట్ పోటీలు గురువారంతో ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా ఇన్చార్జ్ జనరల్ మేనేజర్ ఎంవీ నరసింహారావు, విశిష్ట అతిథిగా జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి కిరణ్ కుమార్ లు హాజరై విజేత టిమ్ లకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ సంధర్భముగా ఇంచార్జ్ జిఎం ఎం.వి. నరసింహారావు మాట్లాడుతూ... 202526 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి కంపెనీ స్థాయి పురుషుల క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించుకోవటం చాలా సంతోషం అని గత మూడు రోజులుగా నిర్వహించిన పోటీలలో 3 రీజియన్ లలో ఉన్న ఆరు (6) సింగరేణి కంపెనీ క్రికెట్ జట్టు క్రీడాకారులు పాల్గొన్న ఈ క్రికెట్ పోటీలలో క్రీడాకారులు అందరూ అద్భుతమైన క్రీడాస్ఫూర్తితో పాల్గొన్నారు అని, క్రీడలలో గెలుపు ఓటములు సహజం అని తెలిపారు. సింగరేణి సంస్థ క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తున్నదని, క్రీడలలో పాల్గొనటం వలన శరీరకముగా గానే కాకుండా మానసికం గా కూడా చాలా దృఢం గా ఉంటారని తెలుపుతూ పోటీలలో గెలుపొందిన కొత్తగూడెం కార్పొరేట్ క్రికెట్ టీం క్రీడాకారులను అభినందించారు. క్రికెట్ పోటీలలో కొత్తగూడెం కార్పొరేట్ క్రికెట్ టీం విజేతగా నిలువగా, మణుగూరు ఇల్లందు రన్నర్ గా నిలిచిన టీంలకు ముఖ్య అతిధిగా హాజరైన ఏరియా ఇన్చార్జ్ జనరల్ మేనేజర్ ఎంవీ నరసింహారావు, విశిష్ట అతిథిగా హాజరైన జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి కిరణ్ కుమార్ బహుమతులను అందజేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో గెలుపొందిన కొత్తగూడెం అండ్ కార్పొరేట్ క్రికెట్ టీం కోల్ ఇండియా స్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనపరిచి క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీని కనపరిచిగెలవాల్సిందిగా కోరుకుంటున్నామని, పోరాడి ఓడిన జట్లు భాధపడకుండా, క్రీడా స్ఫూర్తితో మరింత పట్టుదలతో కృషి చేసి వచ్చే ఏడాది లో అత్యుత్తమ ప్రదర్శన కనపరిచి గెలుపొందాలని కోరుకుంటున్నామన్నారు.

## - మూడవ రోజు ఫైనల్ మ్యాచ్ వివరాలు :

టాస్ గెలిచి కొత్తగూడెం కార్పొరేట్ క్రికెట్ ఫీలింగ్ ఎంచుకొనగా ముందుగా బ్యాటింగ్కు వచ్చిన ఇల్లందు మనుగురి టీం 20 ఓర్లకు నాలుగు వికెట్లు కోల్పోయి 1505 పరుగులను చేయడం జరిగింది ఈ లక్ష్య చేధానలో కొత్తగూడెం కార్పొరేట్ టీం 18 ఓవర్ల రెండు బాల్ లో ఆరు వికెట్లు కోల్పోయి 156 పరుగులు చేసి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలవడం జరిగింది మరియు ముఖ్యంగా ఈ యొక్క ఫైనల్ మ్యాచ్లో సాయి రాకేష్, ఫిట్టర్, పీవీకే.5ఇంక్లైన్ అత్యుత్తమ ప్రదర్శన ఘనపరిచి 82 పరుగులతో నాటౌట్ గా ఉండి కొత్తగూడెం కార్పొరేట్ టీమును విజేతగా నిలపడంలో ఎంతగానో కృషి చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిఎంతో పాటు జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి కిరణ్ కుమార్, కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం (ఏఐటియూసి) అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జె గట్టయ్య, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ , ఏజిఎం(సివిల్) సిహెచ్.రామ కృష్ణ, ఎజిఎం (పర్సనల్) జీ.వి. మోహన్ రావు, డిజిఎం(పర్సనల్) కేసా నారాయణ రావు, కొత్తగూడెం ఏరియా ఇన్చార్జి ఎస్ఓటు జిఎం ఎం. వెంకటేశ్వర రావు, అధికారులు, యూనియన్ నాయకులు, స్పోర్ట్స్ మేనేజర్ కే.సునీల్ కుమార్, సూపర్వైజర్ లు, పర్సనల్, ఎస్ పిసి, ఈ ఎం, సివిల్ శాఖల సిబ్బంధి, ఫైనల్ మ్యాచ్లో పాల్గొన్న జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# అబ్బురపరిచిన వెల్ బేబీ షో కార్యక్రమం

రుద్రంపూర్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:





కొత్తగూడెం ఏరియా, జనరల్ మేనేజర్ కార్యాలయంలో జరిగే సింగరేణి దినోత్సవ వేడుకలు2025 ను పురస్కరించుకొని ఉద్యోగులు వారి కుటుంబ మహిళల కొరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే కొత్తగూడెం ఏరియా లో పనిచేస్తున్న ఉద్యోగస్తుల పిల్లలకు వెల్ బేబీ షో నిర్వహించారు. గురువారం ఉదయం 9.30 గంటలకు రుద్రంపూర్ డిస్పెంసరి నందు ఒకటి నుండి ఐదు సంవత్సరాలలోపు వయస్సు గల చిన్నారులకు వెల్ బేబీ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వెల్ బేబీ షో కార్యక్రమం నిర్వహించుటకు ముఖ్య ఉద్దేశం చిన్నారుల యొక్క ఆరోగ్య స్థితిగతులను డాక్టర్ తో చూపించుకొని వారికి తగిన ఆహార అలవాట్లను, పిల్లలు ఏ వయస్సు లో ఎంత బరువు ఉండాలి ఏ ఆహారం తీసుకోవాలి అను వాటిపై తెలుసుకొనుటకు ఈ వెల్ బేబీ షో కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని మరియు ముఖ్యంగా చిన్నారులకు చిన్న వయసులో మొబైల్ ఫోన్లను అలవాటు చేయకూడదని తద్వారా వారి యొక్క మానసిక స్థితిపై ప్రభావం చూపి వారు మానసిక పరమైన వ్యాధులకు గురవుతున్నారని ఎక్కువ శాతం పిల్లలు ప్రస్తుత కాలంలో సెల్ ఫోన్ లకు ఎక్కువగా అలవాటు పడుతున్నందున వారికి సెల్ ఫోన్ లను దూరం పెట్టి ఫిజికల్ ఎక్సర్సైజ్ సంబంధించిన ఆటలను ఆడించాలని వెల్ బేబీ షో కార్యక్రమాన్నికి హాజరైన ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు మంగళవారంన కొత్తగూడెం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయం లో జరిగే సింగరేణి దినోత్సవ వేడుకల నందు బేబీ కింగ్, బేబీ క్వీన్, ప్రిన్స్ - 1, ప్రిన్స్- 2, ప్రిన్సెస్ - 1, ప్రిన్సెస్ - 2 మొత్తం ఆరు (6) బహుమతులు అందజేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి. మధురవాణితో పాటు లేడీస్ క్లబ్ సెక్రెటరీ సునీత మురళి ఏజిఎం(పర్సనల్) జి. వి మోహన్ రావు, డివై పిఎం జి. హరీష్, సీనియర్ పిఓ మజ్జి మురళీ, సేవా సెక్రెటరీ వై అనిత, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది మరియు మహిళలు పాల్గొన్నారు.

# పీహెచ్సిలను తనిఖీ చేసిన డిఎమ్హెచ్ఓ

కొత్తగూడెం, డిసెంబర్ 18 ప్రభాతవార్త:



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారుల కార్యాలయం నవభారత్ పాల్వంచ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గుడిపాడు,అశ్వాపురం , మణుగూరు ఆరోగ్య కేంద్రాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఆరోగ్య సిబ్బంది అందరు సమయ పాలన పాటించాలని,అందరు తమ తమ ఉపకేంద్రాలందు దగ్గర్లో అందుబాటులో ఉండాలని లేనియడల శాఖ పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కుష్ఠ వ్యాధిగ్రాస్తుల గుర్తింపు ఉద్యమంను ఆశ కార్యకర్తలు చేస్తున్న సర్వే ను పరిశీలించిన తరువాత ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలందు జరిగిన శ్రమదాన కార్యక్రమం నందు సిబ్బందితో పాల్గొని వాటి పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ శ్రమదానం కార్యక్రమం నందు పాల్గొన్న సిబ్బంది అందరు తమ అందాన్ని సంతోషాన్ని వ్యక్తపరిచారు .ఈ కార్యక్రమం చాలా ఆహ్లాదకరంగా సంతోషంగా మన కేంద్రాన్ని మనమే శుభ్రం చేసుకున్నామని ,అందరం తారతమ్యాలు మరిచి ఈ కార్యక్రమం ఇలాగే ముందుకు తీసుకోని వెళ్లతామని సిబ్బంది అందరు హార్షం వ్యక్తపరచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ నిశంత్, డాక్టర్ సంకీర్తన, మోహన్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# జాతీయ లోక్ అదాలత్ను విజయవంతం చేయండి

## - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్

కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని కోర్ట్ లలో డిసెంబర్ 21న (ఆదివారం) తారీకున జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలనీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. కక్షి దారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం వలన సమయం, డబ్బు అదా అవుతుందని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కొరకై ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున అత్యధిక కేసులను పరిష్కరించడం కొరకు పోలీసు అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. యాక్సిడెంట్ కేసులు, సివిల్ కేసులు, చీటింగ్ కేసులు, చిట్ ఫన్డ్ కేసులు, భూతగాదాలు కు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు లావాదేవీల కేసులు, టెలిఫోన్ బకాయిల కేసులు, కొట్టుకున్న కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కాంగ్రెస్ సర్పంచ్లకు సన్మానం...

## - పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**చుంచుపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:** కొత్తగూడెం విద్యానగర్ కాలనీలో రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఆవరణలో.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా జరిగిన పంచాయతీ ఎన్నికలలో.. కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లందు, అశ్వరావుపేట, పినపాక నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ పక్షాన నూతనంగా గెలిచిన సుమారు 369 మంది సర్పంచులకు మరో 396 మంది ఉపసర్పంచ్ లకు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సత్కరించారు. స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలపి,గ్రామాల అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా శక్తివంచన లేకుండాపనిచేయాలని, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తూము చౌదరి, నాగ సీతారాములు, పూణెం శ్రీనివాస్, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎం.డి. గౌస్ పాషా, రైల్వే బోర్డు మెంబర్ వైయస్ శ్రీనివాస్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ప్రశాంతి నగర్ సర్పంచ్ అజ్మీరా లైలా, ఉప సర్పంచ్ ఎర్రబడి శ్రీను, వార్డు సభ్యులు సువర్ణపాక రాజేశ్వరి, ఆంగోతు అమల, శ్రీ వాణి, కోరం సుజాత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు తో కలిసి పాల్గొనడం జరిగింది.



# కార్పొరేటర్ ప్రమేయంతోనే స్మశాన వాటికలో గుడిసెలు..!

**- ప్లాట్ల రేట్లు పెంచుకునేందుకు కార్పొరేటర్ పన్నాగం**

**- గుడిసెలు తొలగించాలని కాలనీ వాసుల ఆందోళన**

**ఖమ్మం అర్బన్, డిసెంబర్ 18(ప్రభాతవార్త):**





ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని భూముల విలువకు రెక్కలొచ్చాయి.దింతో రాజకీయంగా పలుకుబడి ఉన్న కార్పొరేటర్లు తమ భూమి వ్యాల్యూ పెంచుకునేందుకు,ప్లాట్లు విక్రయించేందుకు రకరకాల ఎత్తుగడలు వేస్తున్నారు.ఖమ్మం నగరంలోని 4 వ డివిజన్ సాగర్ కాల్వ కట్టకు అనుకుని ఉన్న మంచికంటి నగర్ లో 30 ఏండ్లుగా పేద ప్రజలు నివసిస్తున్నారు. కాల్వ కట్టకు అనుకుని శివారున ఉన్న కొంత ప్రభుత్వ స్థలం ను స్మశాన వాటికా గా ఏర్పాటు చేసుకున్నారు.అస్థలం పక్కనే అదేవిజన్ కు చెందిన కార్పొరేటర్ వెంచర్ కలిగి ఉన్నాడు.స్మశాన వాటిక పక్కనే వెంచర్ ఉండటంతో,ప్లాట్లకు క్రయవిక్రయాలు నిలిచిపోయాయి.ప్లాట్లకు విక్రయం నిలిచి పోవడంతో కార్పొరేటర్ కుటీల పన్నాగం పొందాడు.ఇంకేముంది ఇంటి స్థలం కూడా లేని కొందరు నిరుపేదలతో స్మశాన వాటికలో ఇండ్లు వేయించినట్లు కాలనీ వాసులు ఆరోపించారు.దింతో కార్పొరేటర్ ప్రోత్సాహం తో నిరుపేదలు స్మశాన వాటికలో గుడిసెలు వేసుకుని పక్క ఇండ్లు నిర్మించుకునే ప్రయత్నాన్ని కాలనీ వాసులు అడ్డుకున్నారు.అంతే కాదు,ఇటీవల ప్రభుత్వ అధికారులు స్మశాన వాటికలో వేసుకున్న గుడిసె వాసులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం విడ్డురంగా ఉంది.ఇటీవగుడిసెలు వేసిన నిరుపేద ప్రజల గుడిసెలను రెవెన్యూ,పోలీస్,మున్సిపల్ అధికారులు సంయుక్తంగా తొలగించేందుకు వస్తే కాల్వలో దూకి ఆత్మహత్య చెలుకుంటానని,విద్యుత్ పట్టుకుని ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించడంతో అధికారులు గుడిసెలు తోపగించేందుకు వెనుకాడుతున్నారు.ఇందుకు కారణమైన 4 మరియు 5వ డివిజన్లకు చెందిన ఇరువురు కార్పొరేటర్లు కారణమని ఆరోపిస్తున్నారు.స్మశాన వాటికలో గుడిసెలు వేసుకున్న వారు మాత్రం రెవెన్యూ అధికారులు తమకు ప్రత్యామ్నాయం గా వేరే చోట స్థలం లేదా ఇండ్లు చూపిస్తేనే కాదులుతామని భీష్మించి కూర్చున్నారు.శుక్రవారం స్మశాన వాటికపై గుడిసెలు వేసిన చోటును ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు,సీఐ భాను ప్రకాష్ సందర్శించారు.స్మశాన వాటికపై ఇకపై ఎవ్వరు గుడిసెలు వేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**- ప్లాట్లను అమ్ముకునేందుకే ప్లాన్**

**- ఒంటికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నేత**



డివిజన్ కార్పొరేటర్ తన ప్లాటు అమ్మకానికి రేట్లు రావడం లేదనే ఆలోచనతో స్మశాన వాటికను మూయించేందుకు గుడిసెలు వేయించాడు.గతంలో పల్లె ప్రకృతి వనం పేరుతో స్మశాన వాటికను తొలగించేందుకు ప్లాన్ వేశారు.ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని,స్మశాన వాటికాను కాపాడాలి.

**స్మశాన వాటికను తరలించొద్దు: సాలెమ్మ,నివాసి**



మా కాలనిలో ఎవరు చనిపోయిన అంత్యయక్రియలు చేసేందుకు 30 ఏళ్లగా స్మశాన వాటికను వాడుకుంటున్నాం.అలాంటి స్మశాన వాటికను కబ్జా చేస్తామంటే ఉరుకొము.కబ్జా చేసే వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి.




# ఖమ్మంలో రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నీ

**- 27, 28న డే అండ్ నైట్ మ్యాచులు**

**- టోర్నమెంట్ కన్వీనర్ రాధాకృష్ణమూర్తి**

**ఖమ్మం డిసెంబర్ 18, ప్రభాతవార్త :**



తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల స్థాయిలో డిసెంబర్ 27, 28 తేదీలలో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగే బాల్ బ్యాడ్మింటన్ పోటీలను విజయవంతం చేయాలని సర్దార్ పటేల్ స్టేడియం బాల్ బ్యాడ్మింటన్ ప్లేయర్స్ అసోసియేషన్, టోర్నమెంట్ కన్వీనర్ డాక్టర్ రాధాకృష్ణమూర్తి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... బాల్ బాడ్మింటన్ లెజెండర్ ప్లేయర్ అండ్ కోచ్ పులి రామస్వామి మెమోరియల్ ఆధ్వర్యంలో, ఖమ్మం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సహకారంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల స్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు బిబిఎఫ్ఐ అండ్ రెగ్యులేషన్స్ ప్రకారం డిసెంబర్ 27, 28న సర్దార్ పటేల్ స్టేడియంలో డే అండ్ నైట్ మ్యాచ్ లను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రెండు రోజులు పాటు జరిగే బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన వసతి సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్రీడాకారులకు డ్రెస్ కోడ్ తప్పనిసరి అన్నారు. మ్యాచ్ లు లీగ్ అండ్ సూపర్ లీగ్ తరహాలో నిర్వహించడం జరుగుతుందన్నారు. టీముల నమోదుకు డిసెంబర్ 20 చివరి తేదీ అన్నారు. ప్రతి మ్యాచ్ కు ఖీమ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ఖీ అవార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ. 30 వేలు, 2వ బహుమతి రూ.25వేలు, 3వ బాహుమతి రూ.20వేలు, 4వ బహుమతి రూ. 15వేలు, 5వ బహుమతి రూ. 10వేలతో పాటు మెమొంటోలు ఇవ్వడం జరుగుతుందన్నారు. బాల్ బ్యాడ్మింటన్ అభిమానులు, క్రీడాకారులు టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కోకన్వీనర్ టి రామచంద్రరాజు, కోఆర్డినేటర్ విజయ్ కలాం, ఇంచార్జ్ డాక్టర్ పులి మధు, ట్రెజరర్ మణిభూషణ చారి, అడ్వైజర్లు శంకరమూర్తి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ తిరుపతిరెడ్డి, ఆర్గనైజింగ్ మెంబర్స్ బద్రి శ్రీకాంత్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# 21న నెల నెలా వెన్నెల

**- ఫోటో నాటిక ప్రదర్శన**

**ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 18 ప్రభాతవార్త:**

ఖమ్మం భక్తరాందాసు కళాక్షేత్రంలో ఈనెల 21న సాయంత్రం ఐదు గంటలకు నెల నెల వెన్నెల అభ్యుదయ సంస్కృతిక కదంబం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఎ.సుబ్రహ్మణ్య కుమార్, మోటమర్రి జగన్మోహన్రావు ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరావు ఆత్మీయ అతిథులు మాజీ సర్పంచ్ ఖానాపూర్ హవెలి బొగ్గపెట్టి సరళ పెనుగొండ శ్రీనివాసరావు మిక్కినేని నరేందర్ పాల్గొనున్నారు ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురవెల్లి ప్రవీణ్ కుమార్ కార్యదర్శి సోమ నరసింహారావు లకు అభినందన సత్కారం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా నెల్లూరు క్రాంతి ఆర్ట్స్ థియేటర్ సమర్పించు ఫోటో నాటిక ప్రదర్శించనున్నారు. కళాభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు

# ప్రియదర్శినిలో ఏఐ ఫండమెంటల్స్ వర్క్‌షాప్

**ఖమ్మం డిసెంబర్ 18, ప్రభాతవార్త:**

ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో మ్యాజిక్ బస్ ఫౌండేషన్ వారిఅద్వర్యం లో ఐబీఎం స్కిల్ బిల్డ్ ఏఐ ఫండమెంటల్ పై ఐదు రోజుల వర్క్‌షాప్‌ను గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా





విద్యార్థినులకు కృత్రిమ మేధస్సు యొక్క ప్రాథమిక సూత్రాలను, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పరిశ్రమ అ వ స ం ా ల క ు అ స ు గ ు ణ వై ు స నైపుణ్యాలపై అవగాహన కల్పించనున్నారని, ఈ వర్క్‌షాప్ విద్యార్థినుల కెరీర్ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని, భవిష్యత్తులో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.గోపాల్ ,మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ సాయి రాఘవేంద్ర , డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ ,విభాగాధిపతులు, అధ్యాపకులు, మరియు బీటెక్, బిసిఏ విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించిన సిబ్బందికి ప్రత్యేక అభినందనలు**

**ఖమ్మం డిసెంబర్ 18, ప్రభాతవార్త :**

ఖమ్మం జిల్లా పరిధిలో మూడు విడతల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం జిల్లా పరిధిలో 566 గ్రామ పంచాయతీలకు 566 సర్పంచ్, 566 ఉప సర్పంచ్, 5168 వార్డు సభ్యులకు సంబంధించి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధులలో పాల్గొన్న ప్రతి ఒక్కరు పూర్తి స్థాయిలో చిత్తశుద్ధితో సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించారని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు రాకుండా కట్టుదిట్టంగా ఎన్నికలను నిర్వహించిన అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

**- జిల్లా వైద్య ఆరోగ్యం శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 18:



ప్రతి నెల మూడవ గురువారం నిర్వహించే శ్రమదానంపరిశుభ్రత పచ్చదనం సమష్టి భోజనంఖి కార్యక్రమంలో భాగంగా గురువారం మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యం శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ పాల్గొని మాట్లాడారు.ఆరోగ్య కేంద్రం సిబ్బంది



మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించడం, మానసిక ఒత్తిడి లేని ఆనందదాయకమైన పని ప్రదేశాన్ని సృష్టించడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని అన్నారు. తొలుత ఆయన సిబ్బందితో కలిసి ఆరోగ్య కేంద్ర పరిసరాలను పరిశుభ్రం చేసీ తర్వాత సమిష్టి భోజనం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆసుపత్రిలోని మెడికల్ రిజిష్టర్లు, ప్రయోగశాల , ఫార్మసీ, ఐ.ఎల్.ఆర్ పాయింట్, లేబర్ రూమ్‌లను తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిశాంత్ రావు, డాక్టర్ సునీల్, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు ఎంఎల్హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో మాఫియాల రాజ్యం..

**- మోనంగా ఉంటున్న పాలకులు**

**- రెచ్చిపోతున్న రౌడీ షీటర్లు, నేరగాళ్లు**

**- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 18:



జిల్లాలో మాఫియాలు రాజ్యం మేలుతుంటే పాలకులు మోనం గా ఎందుకు ఉంటున్నారని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేడు ఇసుక, గంజాయి, గుడుంబా, డ్రగ్స్ మాఫియాల అడ్డాగా మారిందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జిల్లాలో నేరగాళ్ళ, దొంగల ముఠాలు, రౌడీ షీటర్లు రెచ్చిపోతుంటే పాలకులు, మంత్రులు మాకేమి పట్టదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు.ప్రత్యేకంగా గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన హడావుడి మాటలు ఇప్పుడు ఎటు పోయాయని ప్రశ్నించారు. ఒకవైపు సీఎం చిలక పలుకులు పలుకుతుంటే, మరోవైపు జిల్లాలో గంజాయి, గుడుంబా వ్యాపారం రోజురోజుకీ పెరుగుతుండటం దారుణమని అన్నారు. పోలీస్ స్టేషన్ల పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారిందని రేగా కాంతారావు విమర్శించారు. గంజాయి, గుడుంబా మాఫియా నేతలకు, రౌడీ షీటర్లకు స్టేషన్లలో కుర్చీలు ఉంటే, సామాన్య ప్రజలు మాత్రం నిలబడి వేడుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు, పోలీస్ వ్యవస్థకు తీరని అవమానమని అన్నారు. ఎమ్మెల్యేలు లక్షల రూపాయలు తీసుకొని పోలీస్ అధికారులకు పోస్టింగులు ఇప్పిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయని, అలాంటి వ్యవస్థ ఉన్నంతకాలం జిల్లాలో శాంతి, భద్రతలు ఎలా ఉంటాయని ప్రశ్నించారు. రాజకీయ జోక్యంతో పోలీస్ వ్యవస్థ నిర్వీర్యమైతే సమాజం ఇలానే నాశనం అవుతుందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో శాంతి భద్రతలకు ప్రాధాన్యత ఉండేదని, మాఫియాలకు కళ్లెం వేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని గంజాయి, డ్రగ్స్, గుడుంబా మాఫియాలపై ఉక్కుపాదం మోపాలని, పోలీస్ వ్యవస్థను రాజకీయాల నుంచి విముక్తం చేయాలని రేగా అన్నారు. లేదంటే ప్రజల తరఫున బీఆర్ఎస్ పార్టీ ఆందోళనలు, పోరాటాలు తప్పవని ఆయన తెలిపారు.

## పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

**- విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు**

**- కళాశాల ప్రిన్సిపల్ బండి శ్రీనివాస్**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:




కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆధ్వర్యంలో ఈనెల 19, 20 తేదీలలో జిల్లా లెవెల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ బండి శ్రీనివాస్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడా పోటీలలో జిల్లా పరిధిలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ పోటీలలో 8 కళాశాలల విద్యార్థులు పాల్గొని తమ క్రీడా నైపుణ్యాలు ప్రదర్శించనున్నారని తెలిపారు. పోటీల ద్వారా విద్యార్థులలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, స్నేహభావం, ఆరోగ్యకరమైన పోటీ తత్వం పెంపొందించబడుతుందని తెలిపారు. మొదటిరోజు పోటీలు ముఖ్య అతిథులచే ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతాయని చెప్పారు. రెండు రోజుల పాటు వివిధ జట్లు వ్యక్తిగత క్రీడా ఈవెంట్లు నిర్వహించనున్నాయని తెలిపారు. పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రశంసా పత్రాలను ముగింపు కార్యక్రమంలో విశిష్ట అతిథుల చేతుల మీదుగా అందజేయనున్నట్లు కొత్తగూడెం గవర్నమెంట్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ తెలిపారు.

## అసాంఘిక శక్తుల పట్ల ప్రభుత్వం నిరక్ష్య వైఖరి వీడాలి..

**- సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన**

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త:




అసాంఘిక శక్తుల పట్ల ప్రభుత్వం, పోలీసులు నిరక్ష య వైఖరి విడనాడాలని, గంజాయి మాఫియా పై ఉక్కు పాదం మోపాలని భద్రాచలం పట్టణ ప్రశాంతతను కాపాడుకుందాం అని కోరుతూ సిపిఎం, ఐద్వా భద్రాచలం పట్టణ కమిటీ ల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. భద్రాచలం పట్టణంలో బుధవారం జరిగిన హత్యాకాండను నిరసిస్తూ దోషులను కఠినంగా శిక్షి ంచాలని కోరుతూ భద్రాచలం పట్టణంలో ప్రశాంతత వాతావరణం నెలకొల్పేలా ప్రభుత్వం పోలీసులు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి,పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు డిమాండ్ చేశారు. ఇంకా వారు మాట్లాడుతూ దక్షి ణాయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం భద్రాచలం పట్టణంలో గత 4నెలల కాలంలో రెండు హత్యలు జరగడం, గంజాయి మత్తులో అసాంఘిక శక్తులు ప్రాబల్యం పెరుగుతుండడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు డి సీతాలక్ష్మి మ్మ పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి ఎన్ నాగరాజు జీవనజ్యోతి కోరాడ శ్రీనివాస్ అజయ్ కుమార్ కుంజా శ్రీనివాస్ ఐద్వా నాయకులు గౌతమి, సుబ్బలక్ష్మి మ్మ, నాగలక్ష్మి మ్మ ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడాలి

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 18:



ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా కేసీహెచ్ పీ లో నిర్వహించిన 56వ రక్షణ పక్షోత్సవాలవాల్లో పాల్గొని మాట్లాడారు. బొగ్గు రవాణా రక్షణ పాటించడంలోనూ కొండాపురం సిహెచ్ పి ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. రక్షణ చర్యలు పాటించడంలో కొండాపురం సి హెచ్ పి రికార్డులు నెలకొల్పిందని అదే పరంపర కొనసాగిస్తూ ప్రమాద రహిత సింగరేణికై ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడాలని ఆయన సూచించారు. అనంతరం రక్షణ తనిఖీ బృందం కన్వీనర్, బెల్లంపల్లి ఏరియా ఇంజనీర్. జి కృష్ణమూర్తి మాట్లాడుతూ తనకు మణుగూరు ఏరియా తో ఎంతో అనుబంధం ఉందని ప్రత్యేకించి కె సి హెచ్ పి లో పనిచేసిన అనుభవం ఉందని పని సంస్కృతి కలిగిన పర్మినెంట్ ఉద్యోగులు, వారికి ఎంతగానో సహకరించే కాంట్రాక్ట్ కార్మికులు,చక్కని పారిశ్రామిక సంబంధాలు కలిగిన నాయకులు వెరసి కొండాపురం సి.హెచ్.పి ప్రతిష్టను మరింత ఇనుమడింప చేస్తున్నారన్నారు. ప్రమాదరహిత సింగరేణికై ప్రతి ఒక్కరు స్వీయ రక్షణతో పాటు అనుక్షణం అప్రమత్తతో పని చేయాలన్నారు.తొలుత ఉద్యోగుల ప్రదర్శించిన రక్షణ సందేశాత్మక లఘు నాటికను రక్షణ తనిఖీ బృందంతో పాటు కార్మికులు అధికారులు తిలకించి, పనిలో వృత్తి నైపుణ్యత కనబరిచిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. అనంతరం బంకర్లను, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్, రైల్వే లోడింగ్ సిస్టం కన్వేయర్ బెల్ట్ పనితీరు, రక్షణ పై కార్మికుల అవగాహన లైటింగ్ తదితర అంశాలను తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏరియా సేఫ్టీ ఆఫీసర్ డి. వెంకట రామారావు , ప్రాజెక్టు అధికారి పికేఓసి పీవో ఎం. రమేశ్ , ఎంఎన్‌జిఓసి పీవో ఈ. శ్రీనివాస్, ఏజెంట్ కొండాపురం వేణు మాధవ్ , ఏజీఎం(ఐఈడి) శ్రీ సిహెచ్. రాంబాబు , డిజిఎం(పర్సనల్) అండ్ అధికార ప్రతినిధి ఎస్. రమేష్ , ఇంచార్జ్ ఏరియా ఇంజినీర్ వీరభద్రుడు , డిజిఎం (ఈ అండ్ ఎం), కేసిహెచ్‌పి వి.మదన్ నాయక్ , డిజిఎం(సివిల్) శివ ప్రసాద్ , డిజిఎం (ఈ అండ్ ఎం), కేసిహెచ్‌పి ఆర్ఎస్ గౌడ , సందీప్ (సి ఎస్ పి), గుర్తింపు సంఘం నాయకులు వై రాంగోపాల్ , ప్రాతినిధ్య సంఘ నాయకులు వర్మ, రక్షణ తనిఖీ బృందం సభ్యులు సిహెచ్ గాబ్రియల్ రాజు, ఏ.జీ. శివప్రసాద్, బి. హనుమాన్ గౌడ్ , బి. సంతోష్ కుమార్ , ఏ. సంపత్, జి. శ్రీనివాస్ , సేఫ్టీ అధికారి లింగ బాబు , డివై.ఎస్ఈ డి.వి.ఎస్.ఎన్ ప్రవీణ్ , సూపర్వైజర్లు నవీన్, వత్సవాయి రవివర్మ, మేస్త్రీలు అంగోత్ మంగీలాల్, కుంటా రవి, పిట్,సేఫ్టీ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు, సూపర్వైజర్లు, కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇల్లందు మండలంలో 3వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలో అధికార కాంగ్రెస్‌కు ఘన విజయం








ఇల్లందు, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

ఇల్లందు మండలంలో బుధవారం జరిగిన మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రధానంగా పైచేయి సాధించింది. మండల పరిధిలోని మొత్తం 29 గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ అత్యధికంగా 17 పంచాయతీలను గెలుచుకుంది.మండలంలోని ధనియాలపాడు, సుభాష్‌నగర్ పంచాయతీల్లో కాంగ్రెస్ అభ్యర్థులు సనప సావిత్రి, వల్లాల మంగమ్మ ఏకగ్రీవంగా సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు. మిగిలిన 27 పంచాయతీల్లో పోటీ జరిగిన 274 వార్డుల్లో 51 వార్డులు ఏకగ్రీవమయ్యాయి.పోటీ జరిగిన పంచాయతీల ఫలితాల ప్రకారం: కాంగ్రెస్: 17 పంచాయతీలు సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ: 4 పంచాయతీలు బిఆర్‌ఎస్: 3 పంచాయతీలు స్వతంత్రులు: 3 పంచాయతీలు మాస్‌లైన్ ప్రజాబంధ: 1 పంచాయతీ టిడిపి: 1 పంచాయతీకాంగ్రెస్ గెలిచిన పంచాయతీల్లో బాలాజీనగర్ పాయం స్వాతి, బొజ్జాయిగూడెం ఆరెం (ప్రియాంక), కొమ్ముగూడెం తాటి యశోద, మామిడిగూడెంఈసం. బాలకృష్ణ, మాణిక్యారం పూనెం స్వర్ణలత, మిట్టపల్లి గుగులోత్ నాగార్జున, ముత్తారపు కట్ట ధారవత్ సరోజ, పోచారంతండా వాంకుడోత్ భారతి, పూబెల్లి మచ్చ సాయమ్మ, రెపల్లేవాడ బానోత్ శారద, తిలక్‌నగర్ ధనసరి స్రవంతి, సీఎస్‌పీ బస్తి మోకాళ్ల లావణ్య కృష్ణప్రసాద్, ఇందిరానగర్ పాయం లలిత, ఒడ్డుగూడెం బోడ కిషోర్, మసీవాగు మూడు సరస్వతి పంచాయతీలు ఉన్నాయి. టిడిపి నుంచి విజయలక్ష్మీ మ్రనగర్‌లో చందావత్ రమేష్, బిఆర్‌ఎస్ నుంచి సుదిమళ్ల కుంజ సుగుణయ్య, బోయితండా బానోత్ కోటి,మామిడిగుండాల ఎట్టి రమణలో విజయం సాధించారు.సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నుంచి పోలారం జర్పుల అంజలి, కొమరారం అజ్మీర బిచ్చ, మొండితోక గొగ్గల విజయకుమారి, మర్రిగూడెం ముక్తి రమేష్ గెలుపొందారు.మాస్‌లైన్ ప్రజాబంధ నుంచి ఒక పంచాయతీలో విజయం సాధించగా, స్వతంత్రులు రాగబోయినగూడెం ఈసాల సురేష్, చల్లసముద్రం ఏప శంకర్, లచ్చగూడెంజర్పుల సురేష్ పంచాయతీల్లో

# ఎమ్మార్పీ ధరలకే మద్యం అమ్మేలా అధికారులు చూడాలి : బిజెపి

ఇల్లందు అర్బన్ డిసెంబర్ 18, ప్రభాతవార్త :

ఇల్లందు పట్టణంలో కొత్తగా ఏర్పాటయిన వైన్ షాపులు ఇప్పుడు ఎలా కొనసాగుతున్నాయో అలాగే కొనసాగాలని బీజేపీ ఎక్సైజ్ అధికారులకు విజ్ఞప్తి చేసింది. గురువారం జరిగిన సమావేశంలో బిజెపి నాయకులు పాల్గొని మాట్లాడుతూ,గతంలో లాగ సిండికేట్ ముఠా గా ఏర్పడి మందు ప్రియులను దోచుకునే ప్రయత్నాలు చేసి,బెల్ట్ షాప్ లకు మద్యం సప్లై చేసి,వైన్ షాపులు ఖాళీగా ఉంచుతూ దోచుకునే ప్రయత్నం చేస్తే బీజేపీ పార్టీ,మహిళా మోర్చ ఆధ్వర్యంలో వైన్ షాపుల ముందు ధర్నాలు,ఆందోళనలు,సిండికేట్ నుండి సప్లై చేసే ఆటోలను అడ్డుకోవడం జరుగుతుందని హెచ్చరిస్తున్నాం,ఇప్పుడు నిర్వహిస్తున్నట్టు గానే మద్యం ప్రియులు కోరుకున్న బ్రాండ్ లు అమ్ముతూ,వీలయితే తగ్గింపు ధరలతో



అమ్మకాలు సాగించాలని కోరుతున్నాం, అలా కాకుండా ప్రజా ప్రతినిధులను అడ్డుపెట్టుకుని సిండికేట్ దందా చేస్తే సహించేది లేదని తీర్మానించడం జరిగినది.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షరాలు శ్రీమతి సుచిత్ర పాసి,జిల్లా మహిళా మోర్చ నాయకురాలు పెద్దబోయిన సునీత, మోకాళ్ల శిరీష,స్రవంతి,జిల్లా ఓబీసీ నాయకులు శాసనాల రామయ్య,సీనియర్ నాయకులు కొల్లి సంజీవరెడ్డి,రేవల్ల నాగరాజు,రాజ్ కుమార్ పాసి,మందవరాజు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# జాగృతి అధ్యక్షురాలుకవితని సన్మానించిన జహారా

ఇల్లందు అర్బన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:

మున్సిపాలి పరిధిలోని ఒకటో వార్డు సత్యనారాయణపురం గ్రామంలోని అటవీ ప్రాంతంలో కొలువై ఉన్న హజరత్ నాగుల్ మీరా దర్గా కి గురువారం తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కుమార్తె, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వచ్చారు. దర్గా నిర్వాకుడు )లక్ష్మీ మ్రనారాయణ ఆధ్వర్యంలో బ్యాండ్ మేళాలతో కవితకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇల్లందు ప్రశ్నించే ప్రజా గొంతుక ప్రెస్ క్లబ్ కార్యదర్శి, ఇండియన్ క్రానికల్ దినపత్రిక జర్నలిస్ట్ జహరాభీ జాగృతి అధ్యక్షురాలు కవితకు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు



# ఖమ్మంలో కాంగ్రెస్ నిరసన

**– రాహుల్ సోనియా గాంధీలపై బీజేపీది కక్ష సాధింపు చర్య**

**– జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

**ఖమ్మం డిసెంబర్ 18, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఈడిని అడ్డుపెట్టుకొని సోనియాగాంధీ రాహుల్ గాంధీ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోనియా రాహుల్ గాంధీలపై వేధింపులకు పాల్పడడానికి నిరసిస్తూ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు టిపిసిసి ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ కమిటీ, నగర కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భారీగా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. కేసుల పేరుతో కొన్ని సంవత్సరాల నుండి ఈడిని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ పైవేధింపులకు పాల్పడి బీజేపీ రాక్షసానందం పొందిందని అన్నారు. డిల్లీ హైకోర్టు తీర్పు బీజేపీ కి చెంప పెట్టు వంటిదని అన్నారు. రెండు దఫాలుగా అధికారంలో ఉన్న బీజేపీ వల్ల దేశంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం శూన్యమని అన్నారు. తమ ఆప్తుల ఆస్తులు కాపాడాలానే తపనలో ప్రజా సంక్షేమం గాలికి వదిలేసింది అని విమర్శించారు.అనంతరం పార్టీ



శ్రేణులను 2టౌన్ పోలీస్ స్టేషన్ కు పోలీసులు తరలించారు . స్వంత పూచీకత్తుపై విడుదల అయ్యగారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య,రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, ఖమ్మం నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్ మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు రాపర్తి శరత్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, కాపా ఆదినారాయణ,శెట్టి రంగారావు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, నరాల నరేష్ నాయుడు, గజ్జి సూర్యనారాయణ,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,జెర్రిపోతుల అంజనీ కుమార్,కిలారి అనిల్, ఏలూరి రవికుమార్,ఫజల్, విప్లవ కుమార్, గద్దం వెంకటయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఇల్లందు, డిసెంబర్ 18, ప్రభాతవార్త:



ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తూ, బిఆర్‌ఎస్ లో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిపట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఇల్లందు మండలంలోని సత్యనారాయణపురంలో గల హజరత్ నాగుల్ మీరా మోలా చాన్ దర్గా ను గురువారం కల్వకుంట్ల కవిత దర్శించగా దర్గా నిర్వాహకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరులతో ఆమె మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసమే జాగృతి జనం బాట నిర్వహించనున్నట్లు తెలిపారు. దర్గాలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు, పార్టీలకు సంబంధం ఉండదని, గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లాలలో తిరుగుతూ, ప్రతి జిల్లాలో రెండు రోజులు ఉంటూ స్థానిక సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇల్లందులో గల హజరత్ నాగుల్ మీరా మోలా చాన్ దర్గా విషయంలో చాలా ఏళ్ల క్రితం ఫారెస్ట్ శాఖ ఇబ్బందులు పెడుతూ ఉంటే తన దృష్టికి రావడంతో వాటిని ఆపడం జరిగిందన్నారు. ఉర్సు ఉత్సవాలకు లక్షలాది భక్తులు రావడం జరుగుతుందని, కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ముందుకు రాకపోవడం సరికాదన్నారు. 8 హెక్టార్ల స్థలంలో గల దర్గాలో హిందూ, ముస్లింల ఐక్యతకు ప్రతికగా రాముని ఆలయం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు దర్గా విషయంలో అటవీ శాఖ ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో వసతులు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా దర్గాకు మహిళలు అధిక సంఖ్యలో వస్తున్నందున వారికి మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. దర్గాపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. పార్టీ గుర్తులతో జరిగే ఎంపీటీసీ, జడ్పీటీసీ, కార్పొరేటర్లు, కౌన్సిలర్స్ ఎన్నికలు పార్టీ బలాబలాలను తెలియజేస్తాయని గుర్తు చేశారు. సర్పంచ్ ఎన్నికలు పూర్తయినందుల గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించడం జరిగిందనీ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి బాధ్యులు, దర్గా సభ్యులు పాల్గొన్నారు.






## వైరా మున్సిపాలిటీ బరిలో వెంకటేష్?

### రాజకీయాలకు అతీతంగా వెంకటేష్ కు పెరుగుతున్న మద్దతు

**వైరా టౌన్ డిసెంబర్ 18 (ప్రభాతవార్త)**



వైరా మున్సిపాలిటీలో పలు జనరల్ వార్డులపై యువ నాయకుడు యూత్ మంచి ఫాలోయింగ్ ఉన్న యువకుడు కష్టం వస్తే మేమున్నామని అండగా ఉండే సోదరులలో ఒక్కడైనా రేచర్ల స్వామి సీతమ్మ దంపతుల రెండవ కుమారుడైన రేచర్ల వెంకటేష్ త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల భారీలో నిలవనున్నాడు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలోని పలు జనరల్ వార్డులలో రేచర్ల వెంకటేశును బరిలో నింపేందుకు స్నేహితులు పలువురు రాజకీయ నాయకులు రాజకీయాలకు అతీతంగా బరిలో నింపేందుకు పూర్తిస్థాయిలో సలహాలు చేస్తున్నారు, రేచర్ల వెంకటేష్ స్థాయిలో ఉన్న ఓ రాజకీయ నాయకుడు ముఖ్య అనుచరుడు లా ఉన్నడు. రేచర్ల వెంకటేష్ రేచర్ల శ్రీకాంత్ సోదరులతో ఓ బలమైన రాజకీయ పార్టీ సమావేలోచన జరిపి బరిలో దిగాలని చెప్పినట్లు సమాచారం. అయితే రేచర్ల వెంకటేష్ కు రేచర్ల యూత్ లో తనకంటూ ఓ ప్రత్యేకత చాటుకొని సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఆపదలో ఉన్నవారికి అండగా ఉన్నాడనే బలమైన వాదన ప్రజల్లో వినిపిస్తుంది. మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో బరిలో నిలబడేందుకు రేచర్ల వెంకటేష్ కు పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుంది. పలువురు రాజకీయాలకు అతీతంగా రేచర్ల వెంకటేష్ ను త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో నిలబడాలని విన్నపాలు కూడా వెలుగుతున్నాయి. అయితే పలువురు మాత్రం రేచర్ల వెంకటేష్ బరిలో నిలబడితే వార్ వన్ సై డే అనే వాదన కూడా వినిపిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో యువ నాయకుడు రేచర్ల వెంకటేష్ రాజకీయ భవిష్యత్తు కు పునాది వేయనున్నట్టు తెలుస్తుంది.

## కలకొడిమ పంచాయితీ సిపిఎం కైవసం

**తల్లాడ, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



మూడు దశాబ్దాల అనంతరం కలకొడిమ గ్రామ పంచాయితీని సిపిఎం వృద్ధ నేత తాతా భాస్కరరావు సతీమణి తాతా సుమతీ బాయి విజయం సాధించారు. మూడు దశాబ్దాల క్రితం కలకొడిమ సీపీఎం పార్టీకి కేంద్ర బిందువుగా మారగా అప్పట్లో ప్రతి ఎన్నిక కూడా ఏకగ్రీవంగా గానే అభ్యర్థిని ఎంపిక చేసే పద్ధతి ఉండేది. అప్పట్లో సీపీఎం పార్టీ నుండి దిరిశాల నరసింహారావు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకోవడం ఆ తరువాత దిరిశాల దాసూరావు ఇద్దరూ కలిసి టిడిపిలో క్రియాశీలకంగా పనిచేస్తూ అటు సిపిఎంను చావు దెబ్బతీశారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో నరసింహారావు, దాసూరావులకు మధ్య రాజకీయ బేధాభిప్రాయాలు రావడంతో ఇద్దరు రాజకీయ ప్రత్యర్థులుగా మారి ఒకరు సొసైటీ చైర్మన్‌గా విజయం సాధించగా దాసూరావు సతీమణి ప్రమీల జట్పీటిసిగా ఎన్నికయ్యారు. సొసైటీ ఎన్నికల్లో సిపిఎం దిరిశాల నరసింహారావుతోనే కలిసి పనిచేయగా దాసూరావు పరాజయం పాలయ్యారు. రెండు రోజుల క్రితం గ్రామపంచాయితీలు ఎన్నికలు జరగగా, సిపిఎం పార్టీలో సుదీర్ఘ కాలం నుండి క్రియాశీలకంగా పనిచేస్తున్న తాతా భాస్కరరావు సతీమణి ఏడు దశాబ్దాలపై బడి ఉన్న సుమతిబాయి 157 ఓట్లతో విజయం సాధించగా ఆరు వార్డులు సిపిఎం కైవసం చేసుకోగా, 2 వార్డులు బీఆర్ఎస్, 2 వార్డులు కాంగ్రెస్ దక్కించుకున్నాయి. ప్రజలు ఎప్పుడు ఎవరికి ఏ విధంగా మద్దతు ప్రకటిస్తారో ఎన్నికల ఫలితాల అనంతరమే తెలిసే పరిస్థితి నెలకొనగా మొన్నటి వరకు గోపాలపేట పంచాయితీలో సిపిఎం సుదీర్ఘ కాలం పాటు పంచాయితీని కైవసం చేసుకుంటుండగా ఈ ఎన్నికల్లో సిపిఎం కలకొడిమను కైవసం చేసుకుంది. మూడు దశాబ్దాల క్రితం సీపీఎంకు మండలంలో 10, 12 గ్రామాల్లో అభ్యర్థులు విజయం సాధించిన సంఘటనలు ఉండగా క్రమేణా ఒక్కో పంచాయితీకి మాత్రమే పరిమితం అవుతూ వస్తున్నారు.

## సరితను అభినందించిన సాగర్

**దమ్మపేట రూరల్ డిసెంబర్ 18 ప్రభాతవార్త**

:దమ్మపేట మేజర్ పంచాయతీలో 12వ వార్డులో కాంగ్రెస్ , సిపిఐ, సిపిఐ ఎంఎల్ పార్టీలు బలపరిచిన జనసేన అభ్యర్థిని దాస రోజు సరిత 116 ఓట్లతో విజయం సాధించారు. జనసేన పార్టీ తరఫున గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులను హైదరాబాదులోని తెలంగాణ జనసేన కార్యాలయంలో జనసేన పార్టీ సంస్కృత విభాగం అధ్యక్షుడు మొగలిరేకుల హీరో సాగర్ జనసేన పార్టీ తరఫున గెలుపొందిన సరితను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో శంకర్ గౌడ్, మహేందర్ రెడ్డి, ఎస్. కే. రెహమాన్, జంగ చందు, కొండపర్వ వినోద్, పారేపల్లి నరేష్, దాస రోజు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపాకలో రీ కౌంటింగ్ పెట్టాలి



**అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట మండల పరిధిలోని ఆసుపాక గ్రామ పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ విషయంలో అవక తవకలు జరిగాయని రీ కౌంటింగ్ పెట్టాలని సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసిన పి ధనలక్ష్మి గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఆసుపాక గ్రామ పంచాయతీ నుండి అభ్యర్థిగా పోటీచేయగా14వ తేదీన ఎన్నికలు జరిగి అదే రోజున లెక్కింపు సమయంలో విద్యుత్‌ను కట్‌చేసి ఓట్లు గల్లంతు చేశారని పోల్ అయిన ఓట్లకు, లెక్కింపులో 31 ఓట్లు తేడా వస్తున్నాయని వీటిని పరిశీలించి రీ కౌంటింగ్ పెట్టాలని కోరారు.

## ఎమ్మెల్యే జారెను కలిసిన సర్పంచ్, ఉప సర్పంచ్‌లు



**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట మండల పరిధిలోని మల్లాయిగూడెం గ్రామ పంచాయతీ పాలకవర్గసభ్యులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణను గురువారం మర్యాదపూర్వకంగాకలుసుకున్నారు. గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతనసర్పంచ్ సంగం వెంకటమ్మ, ఉప సర్పంచ్ తుర్సం జ్యోతి, వార్డు సభ్యుల కలుసుకోగా వారికి జారె శుభాకాంక్షలు తెలిపారు. ఈక్రమంలో మల్లాయిగూడెం పంచాయతీ అభివృద్ధికి తమరి ద్వారా ప్రత్యేక అదనపు నిధులు కేటాయించాలని, అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ కోరడం జరిగింది. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యల పట్ల అవగాహన పెంపొందించుకొని ఎక్కడ ఏఏ మౌలిక వసతులు అవసరమో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలకు పెద్దపీట వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాంబాబు, జయ, లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు లక్ష్మినారాయణ, రామకృష్ణ, దుర్గారావు, చలమారావు, సత్తిబాబు, భూదేవి, భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పుస్తక ప్రదర్శనలో ప్రభాకరాచార్యులు రచనలు

**అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:**

హైదరాబాద్ ఎన్‌టిఆర్ స్టేడియంలో 19 నుండి 29వ తేదీ వరకూ జరుగు 38వ జాతీయ పుస్తక ప్రదర్శనలో అశ్వారావుపేట ప్రముఖ రచయిత, సాహితీవేత్త, సినారె అవార్డు గ్రహీత సిద్ధాంతపు ప్రభాకరాచార్యుల రచనలకు స్థానం లభించింది. స్టాల్ నెంబర్ 233లో ప్రభాకరాచార్యులు రచన్కలెన శతక సాహిత్యంలో మణిపూ స కాళికాంబసప్త శతి, అద్దం తిరిగిన ఆదర్శాలు, ప్రభాత సుమాలు, ప్రభాత కెరటాలు వంటి రచనలు ప్రదర్శించబడనున్నాయి.

## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు....

### మానవతావాదులు, దాతలు సహకరించాలని వేడుకలు.

**...కామేపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం టేకుల తండా గ్రామంలో లకావత్ శ్రీను ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. అందుకు సంబంధించిన వివరాల్లోకి వెళ్తే లకావత్ శ్రీను (35) నాడు తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడాకారుడు. బాడీ బిల్డర్ కూడా. ఇప్పుడు రెండు కిడ్నీలు పాడైపోయి ఆప న్న హస్తం కోసం ఎదురు చూస్తున్నాడు. మానవతా వాదులు, దాతలు ముందుకు వచ్చి తనను ఆదుకోవాలని దీనంగా మొరపెట్టు కుంటున్నారు. గ్రామస్తులు కూడా దయనీయ స్థితిలో ఉన్న శ్రీను ను ఆదుకోవాలని గురువారం మానవతావా దులు, దాతలను కోరారు. ఎల్. శ్రీను, సెల్ నెంబర్ 9346295196 కు ఫోన్ పే ద్వారా గాని, గూగుల్ పే ద్వారా గాని సహాయం అందించి ఆదుకోవాలని వారు కోరారు




## ఎమ్మెల్యే జారెను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**దమ్మపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో అశ్వారావుపేట నియజకవర్గ ఎమ్మెల్యేజారె ఆదినారాయణను కాంగ్రెస్ నాయకులు పలువురు గురువారం కలవడం జరిగింది.

మల్లాయిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా కాంగ్రెస్ నుండి విజయం సాధించిన సంగం వెంకటమ్మ ఎమ్మెల్యేను కలుసుకోగా ఆమెను జారె అభినందించి శుభాకాంక్షలుతెలిపారు. అదే విధంగా దిబ్బగూడెంకు చెందిన కార్యకర్తలు మొడియం రవి, మొడియం సీతారాముడు, బుజ్జి తదితరులు జారెను మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగింది.

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు సిపిఎం నిరసన

**దమ్మపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త:**



కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు నిరసనగా సిపిఎం మండల కమిటీ గురువారం దహనం చేశారు. సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని నీరు కారుస్తుందని గతంలో ఉన్న పాత చట్టం పేరుని అలా ఉంచాలని ఉపాధి కూలీలకు రోజు కూలి రూ.600 నిర్ణయించాలని, 200ల రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డ లక్ష్మి నారాయణ, కొలికిపోగు శ్రీనివాసరావు, నారపోగు అనిల్ కుమార్, మురహరి రఘు, కలువూరి రామకృష్ణ, విద్యా సాగర్ పాల్గొన్నారు.

## సున్నం రమేష్‌ను పరామర్శించిన తాటి

**దమ్మపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త:**



అనారోగ్యంతో బాధపడుతున్న దమ్మపేట మండల పరిధిలోని పార్కెలగండి గ్రామానికి చెందిన సున్నం రమేష్‌ను అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్రమాజీ ట్రైటెకార్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు పరామర్శించారు. అశ్వారావుపేట వైద్యశాలలో అనారోగ్యంతోచికిత్స పొందుతుండగా రమేష్‌ను పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను సూచించారు.

## పంచాయతీలో యువతరం

**దమ్మపేట రూరల్ డిసెంబర్ 18 ప్రభాతవార్త**

:దమ్మపేట గ్రామపంచాయతీ యువతతో నిండి పోనుంది. గ్రామంలోని ప్రజా సమస్యలపై గళం విప్పనుంది. మండల కేంద్రమైన దమ్మపేట మేజర్ పంచాయతీలో సమస్యలు యువతను రాజకీయాల వైపు నడిపించాయి. గ్రామ సమస్యలను నేరుగా వినిపించడం కోసం పార్టీలను వారధి గా చేసుకొని అవకాశాలను అందిపుచ్చుకున్నాయి. సర్పంచ్ నుంచి వార్డు సభ్యుల వరకు యువత కావటం హర్షించాల్సిన విషయం. గ్రామంలోని పారిశుద్ధం, ఉపాధి, మంచినీటి సరఫరా, వీధిలైట్లు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు, ప్రధానంగా బస్టాండ్ లో పెట్రోల్ బంకు నిర్మాణం వంటి సమస్యలతో విసిగిపోయిన యువత నేరుగా సమస్యలపై పోరాటానికి సిద్ధమయింది. ఇరు పార్టీల నుంచి విద్యాధికులు పోటీచేసి విజయం సాధించారు. ప్రజా సమస్యలు, యువత, మరియు రాజకీయాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. యువత రాజకీయాలలో చురుకుగా పాల్గొనడం ద్వారా విద్య, ఉపాధి, సామాజిక న్యాయం వంటి సమస్యలపై దృష్టి సారించి మెరుగైన ప్రజాస్వామ్యానికి దోహదపడగలరు. అయితే ప్రస్తుతం రాజకీయాలపై ఉన్న దూరం, ఉచితల ప్రభావం, సరైన నాయకత్వ లేమి వంటివి యువతకు ఆటంకాలుగా ఉన్నాయి. దీనిని అధిగమించడానికి యువత స్వయంగా రాజకీయాల్లోకి వచ్చి మార్పు తీసుకురావడం అనివార్యం. విద్య, ఉపాధి ,మంచి జీవన ప్రమాణాలు, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల సమస్యలపై తమ పరిధిలో గొంతు వినిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గ్రామ సమస్యలపై నడుంబిగించి రాజకీయాల్లో అరంగేట్రం చేసిన యువత సమస్యల పరిష్కారం ఏ మేరకు చూపుతుందో, డీలపడుతుందో ప్రజల మన్ననలు పొందుతుందో వేచి చూడాల్సిందే.

# ఎలక్ట్రానిక్ డిజిటల్ కాంటాలలో మోసాలు

**కిలో కు 850 గ్రాముల నుంచి..900 గ్రాములే.**
**.వినియోగదారులకు తోకరా..**
**పట్టించుకోని తూనికలు కొలతలు శాఖ అధికారులు.**

ఏన్కూరు,డిసెంబర్ 18, ప్రభాతవార్త

:వ్యాపారులు తూకం లేని త్రాసులను ఉపయోగిస్తుండడంతో తీవ్రంగా నష్ట పోతు న్నామని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఓవైపు నిత్య వసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతుండగా..మరోవైపు పలువురు వ్యాపారులు తూకాలలో మోసాలకు పాల్పడుతు న్నారని పలువురు వాపో తున్నారు.ధరల మోత త ట్టుకోలేక ఉక్కిరి బిక్కిరి అవుతున్న వినియోగదా రుల పరిస్థితి మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా మారింది.మండలం లో చిరు వ్యాపారులు త్రాసులలో మోసాలు జరుగుతున్నా గాని..తూనికలు కొలతల శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారన్న విమర్శలు వెల్లు వెత్తుతు న్నాయి.గల్లీ కిరాణా షాపు నుంచి..పెద్ద షాపులు వరకు తూకంలో వినియోగ దారులకు తోకరా చేస్తున్నారు.పప్పులు..ఉప్పు..కూరగాయలు..నుం చి పాలు నూనె..చికెన్ మటన్ వరకు ఏది కొన్న దోపిడినే..కిలో కొంటె వచ్చే ది 850 గ్రా ముల నుంచి..900 గ్రాముల వరకే వస్తున్నాయి.

సాధారణ త్రాసుల నుంచి ఎ లక్ట్రానిక్..డిజిటల్ తూకం యంత్రాల దాకా దేనిపై తూచిన కూడా ఒక తూక ములోనే మోసం జరుగుతుంది.దీంతో వినియోగదారులు నిలువ దోపిడీకి గు రవుతూనే ఉన్నారు.తూకములో మోసాలు మాత్రం ఆగడం లేదు..అక్రమాల ను నియంత్రించాల్సిన తూనికలు కొలతలు శాఖ అధికారులు పట్టీ పట్టనట్లు గా మొక్కు బడిగా తనిఖీలు చేసి స్వల్ప జరిమానాలకు పరిమితం అవుతు న్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎలక్ట్రానిక్ తూకంలో..మార్కెట్లో తక్కెడ త్రాసులు తగ్గిపోయాయి.దీంతో ఎలక్ట్రానిక్ డిజిటల్ తూ కాలు అందుబాటులోకి వచ్చినా గాని చేతివాటం మాత్రం ఆగడం లేదు.ఎల క్ట్రానిక్ లో మి షన్ తూకం డిస్ ప్లే చూపిస్తుంది.కాబట్టి మోసం ఉండబోదని వినియోగదారులు భా విస్తుంటారు.కానీ తక్కడ త్రాసు కంటే..ఎలక్ట్రానిక్



తూకములోనే అధికంగా మోసాలు ఎక్కువగా జరుగుతుంది.అనుమానం రాకుండా సులువుగా యంత్రములోనే ట్యాంపరింగ్ చేసి..దోపిడీకి పాల్పడు తున్నారు.వాస్తవానికి ఎలక్ట్రానిక్ తూకం మిషన్ ఖాళీగా ఉన్నప్పుడు డిస్ ప్లే( 0) సున్నా బరువును చూపిస్తుంది.తర్వాత దానిమీ ద సరుకులు పెట్టి బరువును లెక్కిస్తారు.ఎలక్ట్రానిక్ యంత్రానికి ఆప్షన్ మార్చడం ద్వారా..త క్కువ సరుకులు పెట్టిన.. ఎక్కువ బరువు డిస్ ప్లే కనిపించేలా చేతివాటం ప్ర దర్శించి మోసాలకు పాల్పడుతున్నారు.ఎలక్ట్రానిక్ తూకంపై10 కిలువులు బరువు పెడితే..10 కిలువుల బరువు ఉన్నట్లు డిస్ ప్లే అవుతుంది.అదే చేతి వాటం ప్రద ర్శించి ఆప్షన్ మార్చితే..10 కిలోల బరువులు..11 కిలోలుగా డిస్ ప్లే చూపిస్తుంది.కీ లో కూరగాయలు..పండ్లు చికెన్ మటన్ వంటివి ఏది కొన్న 850 గ్రాముల నుంచి 900 గ్రాముల వరకు మించవు.కిరాణా షాపుల్లో కూడా బియ్యం..పప్పులు.ఉల్లిగడ్డలు..ఆలుగడ్డలు..వేల్లిఎ ాయలు తదితర వాటిని ఏది కొన్న ఇదే పరిస్థితి. కందిపప్పు కూడా ఉండేది కిలో కాదు..850 గ్రామాల నుండి 900 గ్రాములే.చక్కెర కూడా 400 గ్రాముల నుంచి 450 గ్రాములే..ఇ దే కాదు లీటర్ నూనె గాని..పాలు గాని తీసుకుంటే 850 నుంచి 900 మిల్లి లీ టర్ లే..ఇవే కాదు బియ్యం..ఉప్పులు..పప్పులు నుంచి ఆఖరికి బంగారం దా కా తూకంలో మోసం జరుగు తుంది.

వ్యాపారులు సాధారణ త్రాసులతో పా టు ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలను..ట్యాంపర్ చేసి వినియోగదారులను ని లువుగా దోపిడీ చేస్తున్నారు.ఇలా తెగబడుతూ..సాధారణంగా పండ్ల షాపుల్లో..పండ్లను కూరగాయల షాపుల్లో..చేపల మా ర్కెట్లో చేపలను తదితర మార్కెట్లో సరుకులు కొనుగోలు చేసినప్పుడు ధరల్లో బేరం ఆడుతా ము.సదరు వ్యాపారి మాకు గిట్టుబాటు కాదంటూనే అందుకు అంగీకరించి సరుకులు తూకం వేసి పక్కాగా ఇస్తే..దానిలో చేతివాటానికి అవ కాశం ఉంటుందని గ్రహించాలి.ఎలక్ట్రానిక్ కాంటాలలో బరువు తూచే విధా నాన్ని సమరించేందుకు మోడ్ ఆప్షన్ ఉంటుంది.దీనిని వ్యాపారులు దుర్వి ని యోగం చేసి.తప్పుడు తూకానికి పాల్పడుతున్నారు.నిత్యవసర సరుకులను తూసే త్రాసు కాంటాలు సాధారణంగా ఎలక్ట్రానిక్ కాంటాలను సమతలము లో ఏర్పాటు చేయాలి.సమతలంగా లేకున్నా.ఓవైపు ఎత్తుగా..మరోవైపు ప ల్లంగా ఉన్నప్పుడు తూకం చూపిస్తుంది.ఎలక్ట్రానిక్ కాంటాలపై నేరుగా..తూ చాలనీ సరుకులు..వస్తువుల కోసం కాంటపై ఏదైనా బుట్ట. పళ్లెం వంటిది పెట్టి దానిలో తూకం వేస్తారు.అలాంటప్పుడు కాంటాలో బరువుని జీరో(0)సెట్టింగ్ కు మార్చుతారు.ఆబుట్ట..పళ్లెం బరువు కూడా కలిసిపోయి సున్నాగా చూపి స్తుంది.అయితే తరువాత ఇతర వస్తువులను తూచేటప్పుడు ఆబుట్ట పళ్లెం తీసేసినా..తిరిగి బరువును జీరో (0) సెట్టింగ్ కు మార్చడం లేదు.దీంతో మో సాలు బాగా జరుగుతున్నాయి.

నిబంధనలు పాటించిన వ్యాపారులు..

వ్యాపారులు..నిబంధనలు పాటించకుండా తమ ఇష్టారాజ్యంగా వస్తువుల ను విక్ర యిస్తున్నారు.వినియోగదారులకు నష్టం వాటిల్లకుండా చూసుకోవా ల్సి నా తూనికలు కొలతలు శాఖ అధికారులు అవేమీ పట్టించుకోకపోవడం తో ఫలితం లేకుండా పోతుంది.నిబంధనల ప్రకారం ఏడాదికి ఒక్కసారి ఎల క్ట్రానిక్ కాంటాలకు ప్రామాణిక తనిఖీలు నిర్వహించి..తూనికలు..కొలతలు శాఖ అధికారులతో ముద్ర వేయించుకోవలసి ఉంటుంది.ఈ నిబంధనాలను చాలామంది చిరు వ్యాపారులు పట్టించుకోవడం లేదని..అధికారుల పర్యవేక్ష ణ లేకపోవడం వల్ల దీనికి ప్రధాన కారణంమని మండల ప్రజలు ఆరోపిస్తున్నా రు.

# సింగరేణి( కారేపల్లి) మండల నూతన సర్పంచులు

కారేపల్లి డిసెంబర్ 18 ప్రభాతవార్త

సింగరేణి మండలం లో 41 గ్రామపంచాయతీలలో గెలుపొందిన సర్పంచుల వివరాలు ఇలా ఉన్నాయి.కారేపల్లి : మేదరి వీర ప్రతాప్ (టోని) (కాంగ్రెస్)భాగ్యనగర్ తండా: బానోత్ హీరాలాల్ (కాంగ్రెస్) గేట్ కారేపల్లి : పూసం ఎల్లయ్య (కాంగ్రెస్)గంగారం తండా : నూనావత్ కిరణ్ కుమార్ (స్వతంత్ర)నాను నగర్తండా :మాలోత్విజయకుమారి (కాంగ్రెస్). కోమట్లగూడెం :ఎర్రిపోతు జయసుధ (కాంగ్రెస్) తొడితలగూడెం : బానోత్ ప్రియాంక (స్వతంత్ర) విశ్వనాథపల్లి :ఇస్లావత్ రాజు (కాంగ్రెస్)గుట్ట కింద గుంపు: ఉండం రాఘవులు (కాంగ్రెస్. మంగలి తండా: ధారావత్ వెంకటేశ్వర్లు (కాంగ్రెస్) అప్పాయిగూడెం: దండు ప్రవీణ్ (స్వతంత్ర) ఎర్రబోడు :ఈసాల అలివేలు మంగ (కాంగ్రెస్ గుంపెళ్ళ గూడెం: గుగులోత్ కృష్ణవేణి (కాంగ్రెస్) పోలంపల్లి : ధారావత్ హేమలత (కాంగ్రెస్)పాత కమలాపురం: తేజావత్ బాబురావు (కాంగ్రెస్) రేగులగూడెం : ఈసం మూతి వీరస్వామి (కాంగ్రెస్)మొట్లగూడెం: పొడుగు పెంటయ్య (కాంగ్రెస్) చీమలపాడు: మాలోత్ లలిత (కాంగ్రెస్)మాణిక్యారం: భూక్యా పద్మ (కాంగ్రెస్)సూర్యతండ : బానోత్ రాందాస్ (కాంగ్రెస్) రావోజీ తండా :భూక్య బాలు (కాంగ్రెస్)పాటి మీద గుంపు :గుగులోత్ సుజాత (కాంగ్రెస్) పేరుపల్లి: బానోత్ పద్మావతి (కాంగ్రెస్). గాదెపాడు: భూక్యా రంజిత్ కుమార్ (కాంగ్రెస్) గేట్ రేలకాయలపల్లి : కేళోత్ మంగ (కాంగ్రెస్) బాజుమల్లాయిగూడెం : కోరం కోటమ్మ (సిపిఐ)క ొమ్ము గూడెం: కల్తి భద్రయ్య (కాంగ్రెస్) సీతారాం పురం: మూడ్ కిషోర్ (స్వతంత్ర)చిన్నమడంపల్లి :బానోత్ పద్మ (కాంగ్రెస్)జైత్రం తండా: మూడు జయంతి (బిఆర్ఎస్). భజ్యా తండ: వాంకుడోత్ హనుమంతరావు (కాంగ్రెస్)32. మాదారం: అజ్మీర ఉమారాణి (కాంగ్రెస్)రేలకాయలపల్లి: తేజావత్ శిరీష (కాంగ్రెస్)దుబ్బ తండ : ఆంగోత్ మత్రు ( కాంగ్రెస్). ఉసిరికాయలపల్లి: గుగులోత్



వరలక్ష్మి (కాంగ్రెస్)36. కమలాపురం: వడ్డే ఆదిలక్ష్మి (కాంగ్రెస్) వెంకటియా తండ: బానోత్ బూలి (కాంగ్రెస్) గిద్దవారిగూడెం: వీసాల వెంకటేశ్వర్లు ((కాంగ్రెస్)టేకులగూడెం: గుమ్మడి సందీప్ :సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీబోటి తండా: భూక్యా తులిశ్యా (స్వతంత్ర)కొత్త తండా: ధారావత్ మంగీలాల్ (బి ఆర్ ఎస్)

# పంచాయితీ అభివృద్ధికి కృషి చేస్తా

కారేపల్లి డిసెంబర్ 18 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని కోమట్ల గూడెం గ్రామ సర్పంచిగా ఎన్నికైన జయసుధ అన్నారు. కోమట్ల గూడెం గ్రామంలో గురువారం మాట్లాడుతూ పంచాయతీ సర్పంచిగా ఎన్నికకు సహకరించిన ప్రజలకు అభినందనలు తెలిపారు. గ్రామపంచాయతీలో మౌలిక వసతులు కల్పించేందుకు పాటుపడతానన్నారు. వరద నీరు వెళ్లేందుకు వీలుగా డ్రైనేజీ సౌకర్యం ఉండేలా చూస్తా అన్నారు. నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించడంతోపాటు ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి వచ్చేలా తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కే చంద్రశేఖర రావు గ్రామస్తులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు గురుకుల పుస్తకాల పంపిణీ



వైరా రూరల్ డిసెంబర్ 18 (ప్రభాతవార్త )

వైరా మండల లోని పిఎస్ రెబ్బవరం పాఠశాలలో తల్లపురెడ్డి గోపాల కృష్ణా రెడ్డి తమ దివంగత కుమారుడు విక్రాంత్ రెడ్డి 43వ జన్మదినం సందర్భంగా ఐదో తరగతి గురుకుల ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న 4వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థిని విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్ష గైడులను అందజేస్తూ ఈ రెండు పాఠశాలలో జిల్లాస్థాయిలో నిర్వహించే పోటీ పరీక్షలలో ప్రథమ ద్వితీయ తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేస్తాను అని ప్రకటించినారు అదేవిధంగా వైరా గుట్ట బడి స్కూల్ నందు కూడా పుస్తకాలను అందజేశారు. రెబ్బవరం ప్రధానోపాధ్యాయులు ఆమడాల సుధాకర్, సిపిఎస్ (గుట్ట బడి) వైరా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసచారి, సీనియర్ ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేంద్ర రావు మాట్లాడుతూ దివంగత విక్రాంత రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని వారి పేరు మీద ఇలాంటి సహాయా సహకారాలు పిల్లలందరికీ తమ జీవితంలో చదువులు కొనసాగే విధంగా తోడ్పడతాయని అన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస చారి, పెనుగొండ ఉపేంద్ర రావు , సల్మా, పద్మ, కృష్ణ కుమారి, వైష్ణవి తదితరులు

# అన్నదానంలో పాల్గొన్న సర్పంచ్ అశ్విని

వైరా రూరల్ డిసెంబర్ 18 (ప్రభాతవార్త,)



వైరా మండలం తాటిపూడి గ్రామంలో గురువారం జరిగిన అయ్యప్ప స్వాముల మహా అన్నదాన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా సర్పంచ్ జవ్వాజి అశ్విని మాట్లాడుతూ అయ్యప్ప స్వాములు ఎంతో భక్తితో ఎంతో నిష్టతో మాల ధరిస్తారని ఆ భగవంతుడు శబరిమలై సాక్షిగా ప్రజలను చల్లగా చూడాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకుడు జవ్వాజి నాగరాజు పలువురు మాల ధరించిన అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు

# పల్లె రాజకీయాలు మారిన వ్యక్తుల భవిష్యత్తు నాడు పాలేరు నేడు గ్రామ సర్పంచ్

కారేపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త



స్థానిక సంస్థల ఎన్నికలు పల్లె ప్రాంతాల్లో వ్యక్తుల జీవితాలను తారుమారు చేశాయి. ప్రస్తుతం గ్రామంలో ఒక రైతు వద్ద పాలేరుగా పనిచేస్తున్న ఎల్లయ్య నేడు గ్రామ సర్పంచిగా ఎన్నికల్లో గెలుపొందాడు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సింగరేణి మండలం గేటుకారేపల్లికి చెందిన పూసం ఎల్లయ్య అదే గ్రామంలో పాలేరు పనిచేస్తున్నారు. ప్రస్తుత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చడంతో సర్పంచిగా ఎన్నికయ్యారు. ఎస్టీ జనరల్ స్థానం అవడం, అతనిలో ఉన్న మంచితనంతో గ్రామంలో పెద్దల సహకారంతో ఈ పదవి వరించింది. ఆది నుంచి పేదరిక కుటుంబం, పాలేరు పనిచేస్తూనే ఇంట్లో కుటుంబ పోషణ చూసుకుంటున్న వ్యక్తి సర్పంచి కావ డంతో కుటుంబీకులతో పాటు గ్రామస్థులుసంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## అభివృద్ధి ప్రదాత "మధు బాబుకి" జై కొట్టిన గంగారం ప్రజలు..

**- "కాకర్ల రేవతికి" వరించిన సర్పంచ్ పదవి...**

**- అభివృద్ధి చేసే వారిని ప్రజలు గుర్తించినందుకు ధన్యవాదాలు: మధుబాబు**

సత్తుపల్లి డిసెంబర్ 18 ప్రభాతవార్త :



సత్తుపల్లి మండలం గంగారం గ్రామం కు రాజకీయ ప్రత్యేకత ఉంది. ఇలాంటి గ్రామంలో ఎన్నికల సమయంలో ఇరువర్గాల్లో టెన్షన్ టెన్షన్ కొనసాగటం సహజం గా కొనసాగుతుంది. బుధవారం జరిగిన సర్పంచ్ వార్డ్ నెంబర్లు ఎన్నికల్లో గ్రామ అభివృద్ధి కోసం ప్రజల అవసరాల కోసం పనిచేసే వ్యక్తికి ప్రజలు ఆదరించి ఓట్లు వేసి గెలిపించారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, గ్రామ అభివృద్ధి ప్రదాత, మండల కాంగ్రెస్ యువనేత దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) లు బలపరిచిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కాకర్ల రేవతి విజయం సాధించారు. వీరితోపాటు 8 వార్డ్ నెంబర్లను ప్రజలు ఎన్నుకున్నారు. సంపాదించిన దాంట్లో కొంత గ్రామానికి, ప్రజల అవసరాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చుచేసిన గ్రామ అభివృద్ధి ప్రదాత దాసరి మధుమోహన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థిని వార్డ్ నెంబర్లను ప్రజలు ఎన్నుకోవడంతో అభివృద్ధి చేసే వ్యక్తులు ఎవరు అనేది ఈ ఎన్నికల్లో



ప్రజలు గుర్తించడంతో తేలిపోయిందని మధుమోహన్ రెడ్డి ప్రజలకు,ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామాన్ని భ్రష్టు పట్టిస్తున్న ముగ్గురు వ్యక్తులు....భగవంతుడు జన్మనిచ్చిన మనకు , గ్రామానికి లేదా10 మందికి సహాయం చేయాలి తప్ప దోచుకొని దాచుకోవటం నీతిమాలిన చర్యని దాసరి మధుమోహన్ రెడ్డి గ్రామంలోని దొంగ రాజకీయంచేస్తున్న ముగ్గురు వ్యక్తులపై ఇరుసుకు పడ్డారు. సర్పంచ్ అభ్యర్థిని వార్డ్ నెంబర్లను గెలిపించిన సందర్భంగా గ్రామంలో దాసరి మధుమోహన్ రెడ్డి విజయం సాధించిన అభ్యర్థులతో గ్రామంలో పలు వీధుల్లోఓటర్లకు గురువారం అభివాదం చేస్తూ ప్రదర్శనగా వెళ్లి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఓ వీధిలో ప్రజలను ఉద్దేశించి మధుమోహన్ రెడ్డి మాట్లాడుతూ జన్మనిచ్చిన తన గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజల అవసరాలను తీరుస్తూ ప్రజల మధ్య ఉంటున్న తనను ఈ ముగ్గురు దొంగలు తనను ఊర్లోకి రాకుండా చేద్దా మనీ ప్రచారం చేస్తున్నారని, ఎన్నికల్లో ప్రజలు తమ వైపు ఉన్నారని రుజువైందని దమ్ముంటే రోడ్డుమీద కి మగవాళ్ళ లాగా రావాలని ఇంట్లో ఆడవాళ్ళ లాగా రాజకీయం చేయటం దొంగ రాజకీయం అంటారని మధుమోహన్ రెడ్డి ఆ ముగ్గురు ప్రత్యార్థులకు సవాల్ విసిరారు. ఒకటో వార్డు ఓటమికి గల కారణం దొంగతనంగా రాజకీయం చేసి గెలిచారని అయినప్పటికీ ఓడిపోయిన ఆ వార్డు వ్యక్తి ద్వారానే అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా మధుమోహన్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ కాకర్ల రేవతి, బెజవాడ రాధా, కోలగట్ల చెన్నారావు, కోట మర్తి రమేష్, కోటమర్తి జవహర్లాల్, కరాటే రమేష్, ఒకే మారేశ్వరావు, బండారు మారేశ్వర రావు, జల్లిపల్లివాసుదేవరావు, ఎస్కే గౌస్, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీహేమచల లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్న పంచాయతీ రాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ గుమ్మడి సోమయ్య

మంగపేట డిసెంబర్18, ప్రభాతవార్త:

మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగపేట మండలం లోని గురువారం మల్లూరు గ్రామం లో రెండవ యాదగిరి గుట్ట గా ప్రసిద్ధి గాంచిన కలియుగ దైవం శ్రీ హేమచల లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయం కు వెళ్లి స్వామి వారి దర్శనం చేసుకున్న గుమ్మడి సోమయ్య ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మన ఆడబిడ్డ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, సమ్మక్క సరళమ్మ ల ప్రతిరూపం ధనసరి అనసూయ సీతక్క చొరవ తో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ గా తనకు అవకాశం కల్పించినందుకు సీతక్కకి అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్నకి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ లో కొనసాగుతున్న సందర్భంలో జడ్పీటీసీ గా పోటీ చేసే అవకాశం రావడం తో



మంగపేట మండలం నుండి గెలిచి 2001 నుండి 2006 వరకు పనిచేసి తదుపరి మేజర్ గ్రామ పంచాయతీ కమలాపురం కు 2006 నుండి 2011 వరకు సర్పంచ్ గా పని చేసి కాంగ్రెస్ పార్టీ లో ఇప్పటివరకు ములుగు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులుగా పని చేస్తున్నా తరుణంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కు రాష్ట్ర డైరెక్టర్ గా ఇంతటి గొప్ప అవకాశం ఇచ్చినందుకు మంత్రి సీతక్కకి జిల్లా అధ్యక్షులు పైడకుల అశోకన్న కు మరొకసారి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలోజిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాకేమీ తెలియదు కెనరా బ్యాంక్ మేనేజర్..?

గోవిందరావుపేట ప్రభాతవార్త :

ఏ సబ్జెక్టు అడిగిన తనకు తెలియదంటూ చెప్పడం పరిపాటిగా పసర బ్రాంచ్ కెనరా బ్యాంక్ మేనేజర్ కు దక్కింది. లోన్ల విషయం కానీ, గోల్డ్ అప్రైజర్ విషయం కానీ, బి సి ల విషయం గాని తనకేమీ తెలియదని కెనరా బ్యాంక్ మేనేజర్ సమాధానం ఇస్తున్నాడని పలువురు ఖాతాదారులు వాపోయారు. కెనరా బ్యాంకు రాజుపేట బ్రాంచ్ ఆధ్వర్యంలో గోల్డ్ రుణాల కుంభకోణం జరగగా గోల్డ్ అప్రైజర్ ను ఒక్కరే ఉంటారా మార్చవచ్చా అనే విషయం అడగగా తనకేమీ తెలియదని అది థర్డ్ పార్టీ సబ్జెక్ట్ అని దాటవేశారు. అదేవిధంగా కెనరా బ్యాంకు పరిధిలో పలు గ్రామాలలో చేస్తున్న బీసీల వివరాలు తెలియాలని తెలుపగా తనకేమి తెలియదని ఈరోజు మెయిల్ పెడితే మరో రెండు రోజులు సమాధానం వస్తుందని పాత్రికేయులు చెప్పడం మేనేజర్ స్థాయి ఏంటో అర్థం అయిదని స్థానిక ఖాతాదారులు అభిప్రాయపడుతున్నారు. కొత్త లోన్ ఇవ్వాలన్న ఇవ్వడంలేదని చెప్తున్నారని పలువురు మహిళా సంఘాల సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయమై లోతుగా విచారణ చేయగా సదర్ మేనేజరు కేవలం రెండు నెలలు మాత్రమే ఇక్కడ వర్క్ చేస్తారని తర్వాత కొత్త మేనేజర్ వస్తారని తెలుపుతున్నారు. మరో రెండు నెలల వరకు ఖాతాదారులకు ఇలాంటి ఇబ్బందులు తప్పవని అంటున్నారు. ఈ విషయంలో బ్యాంకు ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఖాతాదారుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శివ నాయక్

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త:** ప్రథమ శ్రేణి న్యాయస్థానానికి ఒక కేసు లో హాజరైన కక్షి దారుడు తన అంగవైకల్యం వలన కోర్ట్ మెట్లు ఎక్కి కోర్ట్ హాల్ లోకి రావడం వీలు పడలేదు. ఈ విషయం గమనించిన భద్రాచలం జ్యూడిషియల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శ్రీ వి. శివనాయక్ తనే స్వయంగా కక్షి దారుని వద్దకి వచ్చి అతని వాంగ్మూలం తీసుకున్నారు. న్యాయమూర్తి చేసిన ఈ మంచిపనిని న్యాయవాదులు, ఇతర కక్షి దారులు అభినందించారు. గతంలో కూడా ఎన్నోసార్లు అనారోగ్యం, అంగవైకల్యం తో బాధ పడుతూ, కోర్ట్ హాల్ లోపలకి రాలేని



పరిస్థితులు ఉన్న కొంతమంది కక్షిదారుల వద్దకి న్యాయమూర్తి శ్రీ వి. శివ నాయక్ స్వయంగా వచ్చి వారి వాంగ్మూలాలు తీసుకోవడం జరిగింది.




## సత్తుపల్లి మండలంలో సర్పంచులు, ఉప సర్పంచులు..

సత్తుపల్లి డిసెంబర్ 18 ప్రభాతవార్త:



సత్తుపల్లి మండలంలోని 21 గ్రామపంచాయతీల ఎన్నికలు బుధవారంతో ముగియటంతో అయపంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థులు ఉప సర్పంచుల వివరాలు ను ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు గురువారం ప్రకటించారు. బేతుపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్లు, దొడ్డ రాజేంద్రప్రసాద్, (అమ్ములు) చిట్టి మడి చెన్నకేశవులు, బుగ్గపాడు గ్రామ సర్పంచ్ ,ఉప సర్పంచులు, బొడ్డు రోజా లక్ష్మి, పాలగాని శ్రీనివాసరావు, చెరుకుపల్లి సర్పంచ్ ఉప సర్పంచ్, పొట్ట బాబురావు, వాడే కృష్ణయ్య, గంగారం గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్లు కాకర్ల రేవతి, బెజవాడ రాధ, గౌరి గూడెం సర్పంచ్, ఉప సర్పంచులు తోటకూర అనూష, పుచ్చకాయల స్వప్న, కాకర్లపల్లి సర్పంచి ఉప సర్పంచ్లు, పొదిలి మారేశ్వర రావు, సిహెచ్ రాధకృష్ణ, కృష్ణాపురం సర్పంచ్ ఉప సర్పంచులు తోటచర్ల భాను ప్రకాష్ ,గుగులోతు లక్ష్మి, కిష్టారం సర్పంచ్ ఉప సర్పంచులు నరుకుల్ల రాజేశ్వరి, శీలం నాగమణి, కొత్తూరు సర్పంచ్ ఉప సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, నారాయణపురం సర్పంచ్ ఉప సర్పంచ్ తేళ్లూరి లక్ష్మి, తుమ్మూరు తిరుమలరెడ్డి, పాకల గూడెం సర్పంచ్, ఉప సర్పంచ్ ధారావతు సునీత, చిన్న శెట్టి మాధవరావు, రామ గోవిందాపురం సర్పంచ్ ,ఉప సర్పంచ్లు మందపాటి మోనిక రెడ్డి, భేతి నరసమ్మ, రామనగరం సర్పంచ్, ఉప సర్పంచ్ ఒంటెద్దు వెంకటమ్మ, సాలి విజయ్ కుమార్, రేగళ్లపాడు గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ వడ్డంగి రవీంద్ర , కీసర శ్రీనివాసరావు, రేజర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్లు భీమిరెడ్డి అరుణ, గద్దల లక్ష్మి, రుద్రాక్ష పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ సర్పంచులు పాయం నాగేంద్రబాబు, ఒగ్గు భూపతిరెడ్డి, సదాశివుని పాలెం సర్పంచ్ ఉప సర్పంచ్ చాట్ల దుర్గ, మందపాటి వెంకటేశ్వర రెడ్డి, సిద్ధారం సర్పంచ్, ఉప సర్పంచ్ తోటకూర మధు, నడికుదురు రాంబాబు, తాళమడ సర్పంచ్ ఉప సర్పంచ్ సిరికొండ వంశీ, మందలపు వెంకట ప్రభాకర్ రావు, తుంబూరు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్లు కూసంపూడి వీరబాబు, నాగ గోపాలరావు, యాతాల కుంట గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్లు తాటి ఈశ్వరి, బట్టు మధుసూదన్ రెడ్డి, లు ఎంపికైనట్లు ఎంపీడీవో నాగేశ్వరావు తెలిపారు.

## బుగ్గపాడులో బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు..

**సత్తుపల్లి డిసెంబర్ 18 ప్రభాతవార్త :** సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామపంచాయతీ లో బుధవారం జరిగిన సర్పంచి వార్డ్ నెంబర్లు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన బొడ్డు రోజా లక్ష్మి శివ, సమీప ప్రత్యర్థి పై భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల గ్రామంలో బిఆర్ఎస్ శ్రేణులు టపాసులు కాల్చుకొని సంబరాలు జరుపుకున్నారు. పంచాయతీ లో సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డు సభ్యులను కూడా అత్యధిక మెజార్టీతో ఎన్నుకోవడంతో బుగ్గపాడు ప్రధాన రహదారిలో సర్పంచ్ అభ్యర్థిగా విజయం సాధించిన బొడ్డు రోజా లక్ష్మీ శివ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున హాజరై రంగులు చల్లుకుంటూ టపాసులు క కాల్చుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.



# ఆరోగ్యవంతమైన సమాజమే సొసైటీ లక్ష్యం

**నేలకొండపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:**

ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణమే భక్త రామదాస్ సర్వీస్ సొసైటీ లక్ష్యమని భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు ఏటుకూరి వెంకట రామారావు వెల్లడించారు. బోదులబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం గర్భిణీలకు పౌష్టికాహారం కిట్లు ను పంపిణీ చేశారు. గర్భిణీలు ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యులు వివరించారు. ఈ సందర్భంగా పలువురు భక్త



రామదాస్ సర్వీస్ సొసైటీ ప్రతినిధులు మాట్లాడారు. మారుముల గ్రామంలోని ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు సొసైటీ కృషి చేస్తుందని అన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాలలో వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి సంపూర్ణ ఆరోగ్యం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యాధికారులు డాక్టర్ అర్జున్ గౌతమ్, డాక్టర్ ఎస్.గీత, మాజీ జడ్పీటీసీ మెంబర్ మీసా ముతయ్య, భక్త రామదాస్ సర్వీస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి గెల్లా వెంకటరమణ గుప్తా, సొసైటీ ప్రతినిధులు గెల్లా జగన్ మోహన్ రావు, కొత్తా రమేష్, ఒరుగంటి నారాయణరావు, షేక్ .ఖాసింసాహెబ్, కట్టెకోల చిన్నికృష్ణ. యలమద్ది లెనిన్, కె.వీ.చారీ, దేవరశెట్టి లక్ష్మణావు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




## చెరువుమాధారం ఉపసర్పంచ్ గా వెంకటరత్నం

**నేలకొండపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:**



చెరువుమాదారం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక ఉత్కంఠభరితంగా సాగిన వ్యవహారంలో మూడో సారి ముడిపడింది. ఈ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా బీఆర్ఎస్ కు చెందిన అమరగాని యల్లయ్య ఎన్నికయ్యారు. ఉప సర్పంచ్ ఎన్నికకు పోటీ తీవ్రం కావటంతో అకస్మిక ఎన్నికను గురువారం నిర్వహించారు. పంచాయతీలో మొత్తం 12 వార్డులకు గాను కాంగ్రెస్ కు 6 వార్డులు, బీఆర్ఎస్ కూటమికి 6 వార్డులు వచ్చాయి. సర్పంచ్ ఓటుతో బీఆర్ఎస్ కూటమికి ఉప సర్పంచ్ పదవికి దక్కనున్నది. కానీ పొత్తులో భాగంగా సీపీఎంకు చెందిన వారికి ఇవ్వాలని ఆపార్టీ పట్టుబట్టటంతో ఎన్నిక రెండు పర్యాయాలు వాయిదా పడింది. గురువారం ప్రత్యేక ఆకస్మిక సమావేశంను నిర్వహించారు. రిటర్నింగ్ అధికారిగా మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావును, ప్రత్యేకాధికారిగా మండల తహశీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లును నియమించారు. ఏఆర్ పోలీస్ బందోబస్తు మధ్య ఉప సర్పంచ్ ఎన్నికను పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఉదయం 9 గంటలు నుంచి 11 గంటల వరకు బీఆర్ఎస్ , సీపీఎం మధ్య చర్చలు జరిగాయి. బీఆర్ఎస్ కు చెందిన 8వ వార్డుకు చెందిన సభ్యుడు నందిగామ వెంకటరత్నం తమకు ఇవ్వాలని పట్టుబట్టారు. కాంగ్రెస్ సభ్యులకుఓ సభ్యుడు జత కడితే ఉప సర్పంచ్ పదవి కొట్టుకపోయే అవకాశం ఉండటంతో చివరకు ఎట్టకేలకు బీఆర్ఎస్ నాయకులు నందిగామ వెంకటరత్నంకు ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో బీఆర్ఎస్ సభ్యులు అంతా ఒకేసారీ పంచాయతీ కార్యాలయంకు చేరుకున్నారు. కాంగ్రెస్ కు చెందిన సభ్యులు ఆ తరువాత రావటంతో ఎన్నిక ఏం జరుగుతుందోనని ఇరు పార్టీల మధ్య తీవ్ర ఉత్కంఠత నడిచింది. మొత్తం మీద 8 వ వార్డు కు చెందిన నందిగామ వెంకటరత్నంను సర్పంచ్ అమరగాని యల్లయ్య ప్రతిపాధించారు. 9 వ వార్డు సభ్యుడు కొచ్చెర్ల పుల్లయ్య బలపరిచారు. సింగిల్ నామినేషన్ కావటంతో ఉప సర్పంచ్ గా వెంకటరత్నంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఈ ఎన్నిక వద్ద గ్రామంలో రెండు పార్టీల కు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. పోలీసులు రంగ ప్రవేశంతో ఎన్నిక ప్రశాంతంగా.. ముగిసింది.

## మంత్రి పొంగులేటిని కలిసిన నూతన సర్పంచ్‌లు



**కామేపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:**

మండలం లో 16 పంచాయితీ ల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు ఎమ్మె ల్యే కోరం కనకయ్య,రాష్ట్ర అగ్రికల్చర్ కమి షన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి అభినందించారు.గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని క్యాంపు కార్యాల యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో అభినందించారు. శాలువా కప్పి సత్కరించారు.స్వీట్స్ అం దించి శుభాకాంక్షలు తెలిపారు. విజయాల వెనుక కాంగ్రెస్ కార్యకర్తల కష్టం,కృషి ఎం తగానో ఉందని పేర్కొన్నారు.రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలు పునరావృ తం అవుతాయని తెలిపారు.ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులు ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని,మీ శీనన్నగా నేను ఉన్నాను..ఏ ఒక్క కార్యకర్తకు ఆపద వచ్చిన అండగా ఉంటానని హామీ ఇవ్వ డం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,డిసిసి బి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి,కొండాయిగూడెం సొసైటీ చైర్మ న్లు పుచ్చకాయల వీరభద్రం,ధనియాకుల హనుమంతరావు, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యానారాయ ణ,జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య,ఏపూరి మహేందర్ కుమార్, ఎస్.కె ఫత్తే మహమ్మద్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్ల వేణు,మాజీ ఎం పీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రె డ్డి,నల్లమోతు లక్ష్మయ్య,పండితాపురం సర్పంచ్ ధరావత్ అనురాధ,ఉపసర్పంచ్ మేకల మల్లికార్జున్,కొత్త లింగాల సర్పంచ్ ఇట్టా శ్రీనివాస్,జగన్నాథ్ తండా సర్పంచ్ బానోతు దీను,లాల్య తండా సర్పంచ్ మాలోత్ సౌజన్య,కెప్టెన్ బంజర సర్పంచ్ అరెం అచ్చమ్మ,గోవింద్రాల గ్రామ సర్పంచ్ బానోత్ కమల, పాత లింగాల సర్పంచ్ కిన్నెర సుజాత,పింజరమడుగు గ్రామ సర్పంచ్ గుగులోత్ భాష, టేకులతండా సర్పంచ్ జరుపల రెడ్యా, తాళ్ల గూడెం సర్పంచ్ లకావత్ సునీత, నెమలిపురి సర్పంచ్ భూక్య బలరాం, జోగ్గూడెం సర్పంచ్ భూక్య సైదమ్మ,రామకృష్ణాపురం సర్పంచ్ అజ్మీర ద్వాలి,రుక్కి తండా స ర్పంచ్ గుగులోత్ రమాదేవి,సాతానిగూ డెం గ్రామ సర్పంచ్ భూక్య రెడ్యా,పొన్నెక ల్ సర్పంచ్ గుగులోతు భూమిక, ఉప సర్పంచ్ మల్లెల వసంతరావు,కామేపల్లి ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి, ముచ్చర్ల గ్రామ ఉపసర్పంచ్ రేగళ్ల ఉమా రాము తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ను కలిసిన గాదెపాడు సర్పంచ్

**కారేపల్లి: డిసెంబర్ 18 ప్రభాతవార్త**



సింగరేణి మండలం గాదెపాడు గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన భూక్యా రంజిత్ కుమార్, గురువారం వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ను కొత్తగూడెం లోని ఎమ్మెల్యే స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాందాస్ నాయక్ రంజిత్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం మాట్లాడుతూ గాదెపాడు గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని, అందుకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు. నూతన సర్పంచ్ మాట్లాడుతూ తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ఆశీర్వాద బలం తనకు ఎల్లవేళలా ఉండాలని, గ్రామపంచాయతీ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. గ్రామ పంచాయితీని అభివృద్ధి చేయడంలో తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని రంజిత్ కుమార్ తెలిపారు.

## పద్మకు సిపిఐ నాయకుల నివాళి



**కారేపల్లి: డిసెంబర్ 18 ప్రభాతవార్త**

సింగరేణి మండలం మాదారం సిపిఐ సీనియర్ నాయకులు స్వర్గీయ కొప్పెన వేలాద్రి కుమారుడు కేవీ విద్యానికేతన్ కరస్పాండెంట్ కొప్పెర రంగారావు సతీమణి కొప్పెర పద్మ చాలా కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న సిపిఐ జాతీయ నాయకులు భాగం హేమంతరావు, పద్మ భౌతిక కాయాన్ని సందర్శించి, పూలతో నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ వైరా నియోజవర్గ ఇన్చార్జి ఎర్రబాబు, సిపిఐ మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ, తదితరులు ఉన్నారు

## చిన్నమునగాల ఉపసర్పంచ్ గా మోనిక

**కొణిజర్ల డిసెంబర్ 18 ప్రభాత వార్త :**

చిన్నమునగాల గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ గా పాపగంటి మోనిక గురువారం ఏకగ్రీవంగా ఎన్నికైనది. గురువారం పంచాయతీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి దొడ్డిగార్ల అబ్రహం, పంచాయతీ కార్యదర్శి చిట్టెమ్మ ఎన్నిక కమిషన్ నిబంధనల మేరకు, ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మొదటి వార్డు సభ్యురాలు పాపగంటి మోనిక ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన మోనికను సర్పంచ్ పూనాటి బాబురావు, సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపినారు. ఎంపీవో ఉపేంద్రయ్య, తహశీల్దార్ నారపోగు అరుణ, సమక్షంలో రిటర్నింగ్ అధికారి ధ్రువీకరణ పత్రం అందజేశార్లు ఎస్సై జి సూరజ్ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినారు. ఉపసర్పంచ్ గా ఎన్నికైన అభ్యర్థినికి పలువురు వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు అభినందనలు తెలిపి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరినారు.

## నేలకొండపల్లి సర్పంచ్ వెంకటలక్ష్మికి సన్మానం



**నేలకొండపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీలో సిపిఎం బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచి అభ్యర్థిగా పోటీ చేసి అత్యధిక మెజారిటీతో గెలుపొందిన శీలం వెంకటలక్ష్మిని గురువారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం (రావెళ్ళ సత్యనారాయణ భవనం) నందు సిపిఎం నాయకులు శాలువ కప్పి ఘనంగా సన్మానించి, అభినందించారు. భవిష్యత్తులో నేలకొండపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధిలో పాలకవర్గానికి తమ సంపూర్ణ మద్దతు సహకారం ఉంటుందని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కెవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, రావెళ్ల సుదర్శన్ రావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, ముందడపు మురళీకృష్ణ, కె.వి చారి, కూచిపూడి శ్రీదేవి, తెల్లమేకల శేషుబాబు, ఎడవల్లి సైదమ్మ, మున్నంగి లక్ష్మి, ఎస్ కే అబ్దుల్, సామాల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# పాల ఉత్పత్తులతో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలవాలి

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**ప్రణాళికాబద్ధంగా ఇందిరా మహిళా డెయిరీ**

**పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారుల నియామకం**

**ఇందిరా మహిళా డెయిరీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించిన డిప్యూటీ సిఎం**



ఖమ్మం డిసెంబర్ 18, ప్రభాతవార్త:

ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళికా శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు గురువారం హైదరాబాద్ నుంచి ఇందిరా మహిళా డెయిరీపై సెర్ఫ్ సీఈఓ దివ్య, ఎన్.ఆర్.ఎల్.ఎం. బృందం, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఖమ్మం, వరంగల్ హన్మకొండ జిల్లా కలెక్టర్లతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ..ఖమ్మం జిల్లా పరిధిలో ఉన్న పాల కొరతను తగ్గిస్తూ మహిళలు ఆర్థికంగా ఎదిగేలా ఇందిరా మహిళా డెయిరీ పని చేస్తుందని, రాబోయే 3 సంవత్సరాలలో 20 వేల మంది మహిళలు భాగస్వామ్యం అయ్యేలా ఇందిరా మహిళా డైయిరీ ప్రాజెక్టు ప్రణాళికను తయారు చేసామని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు కోసం ప్రత్యేకంగా 27 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. పాల ఉత్పత్తి, సేకరణ, చిల్లింగ్, సేల్స్, మార్కెటింగ్ రంగాల్లో బాగా పని జరిగేలా నిర్దిష్ట ప్రణాళిక సిద్ధం చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ ద్వారా మధిర పరిధిలో 200 పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ ద్వారా పాలు మాత్రమే కాకుండా పన్నీర్, కోవా, నెయ్యి, స్వీట్స్ వ్యాపారం చేసేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం క్రింద 80 గ్రామాలలో 3200 మహిళలను ఎంపిక చేసి 80 పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, రోజుకు 16 వేల లీటర్ల పాల సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామని, 5 వేల లీటర్ల సామర్థంతో చిల్లింగ్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. 4 రిటేల్ కేంద్రాలతో పాలు, పాల ఉత్పత్తుల విక్రయం ప్రారంభించి, క్రమ పద్ధతిలో ఆ సంఖ్యను 10 కు పెంచాలని అన్నారు. లబ్దిదారులకు పాడి పశువుల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. నాణ్యమైన పశువులను లబ్దిదారుల ఆమోదంతో కొనుగోలు చేయాలని, పాడి పశువుల కొనుగోలుకు ప్రత్యేక అధికారులను కేటాయించాలని అన్నారు. సెర్ఫ్ సీఈఓ దివ్య మాట్లాడుతూ.. నాణ్యమైన పశువుల కొనుగోలు, పాల ఉత్పత్తి వ్యాపారంలో నైపుణ్యత ఉన్న అధికారులను ఎంపిక చేసి ఇందిరా మహిళా డెయిరీలో నియమించనున్నట్లు తెలిపారు. రిటేల్ సెంటర్, బి.ఎం.సి. సెంటర్, పాల సేకరణ కేంద్రాల నిర్వహణ అనుగుణంగా అవసరమైన సిబ్బంది నియామకంపై దృష్టి సారించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 125 మంది లబ్దిదారులకు 2 పాడి పశువుల చొప్పున పంపిణీ చేసామని, రోజుకు ఒక పశువు సరాసరి 6 లీటర్ల మేర పాలు ఇస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. మధిర ప్రాంతంలోని ప్రతి మండలంలో బి.ఎం.సి. యూనిట్లను ఏర్పాటు చేస్తున్నామని, ఎర్రుపాలెంలో పాల సేకరణ జరుగు తుందని, మిగిలిన 4 మండలాల్లో బి.ఎం.సి. ఏర్పాటులో చిన్న చిన్న పనులు చేయవలసి ఉన్నాయని వాటిని త్వరగా పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన పాడి పశువులను పెద్ద సంఖ్యలో కొనుగోలు చేసి లబ్దిదారులకు అందించనున్నామని, మొదటి విడత వచ్చిన ఫలితాలను క్రోడీకరిస్తూ రెండవ విడత కొనుగోలు సిద్దం చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు 40 వేల పాడి పశువులను కొనుగోలు చేయాల్సి ఉంటుందని, దీనికి సంబంధించి రాష్ట్రం నుంచి గైడెన్స్ కావాలని అన్నారు. తక్కువ ధరకు మంచి నాణ్యమైన పశువుల కొనుగోలు ప్రక్రియ కీలకంగా ఉందని అన్నారు. పాల ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు, పశువుల కొనుగోలు సమాంతరంగా జరగాల్సి ఉందని అన్నారు. ఈ వీడియో సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, బిసి సంక్షేమ శాఖ అధికారిణి జ్యోతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టమస్ శాంతి, ప్రేమ, కరుణకు ప్రతీక

**జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

కొత్తగూడెం, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

క్రిస్టమస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణ, త్యాగం వంటి మానవీయ విలువలకు ప్రతీక అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో కార్యాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్టమస్ వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి ఉద్యోగులు, సిబ్బందికి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు శాంతాక్లాజ్, వేషధారణలతో పాటు నృత్యాలు, పాటలు, సందేశాత్మక ప్రదర్శనలు చేసి అందరినీ అలరించారు. క్రిస్టమస్ పండుగ స్ఫూర్తిని ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చాయి. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... క్రిస్టమస్ పండుగ శాంతి, సంతోషం, ప్రేమ, కరుణ, త్యాగం వంటి






విలువలను సమాజానికి గుర్తు చేసే గొప్ప పండుగ అని అన్నారు. యేసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శప్రాయమని, వాటిని ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. పరస్పర సహకారం, సహనం, సోదరభావంతో జీవించడమే క్రిస్టమస్ పండుగ యొక్క అసలైన సందేశమని తెలిపారు. క్రిస్టమస్ పండుగను క్రైస్తవ సోదరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ క్రిస్మస్ ప్రతి ఇంట్లో ప్రేమ, సంతోషం, శాంతి, సిరిసంపదలు వెల్లివిరియాలని కోరారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణ లత లెనీనా, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, టీజీవోస్ జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు అమరనేని రామారావు జిల్లా అధికారులు, పాస్టర్లు ప్రభుదాస్, తిమోతి, ఐడీఓసీ కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొని క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించిన సిబ్బందికి ప్రత్యేక అభినందనలు**

ఖమ్మం డిసెంబర్ 18, ప్రభాతవార్త :



ఖమ్మం జిల్లా పరిధిలో మూడు విడతల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో 566 గ్రామ పంచాయతీలకు 566 సర్పంచ్, 566 ఉప సర్పంచ్, 5168 వార్డు సభ్యులకు సంబంధించి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధులలో పాల్గొన్న ప్రతి ఒక్కరు పూర్తి స్థాయిలో చిత్తశుద్ధితో సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించారని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు రాకుండా కట్టుదిట్టంగా ఎన్నికలను నిర్వహించిన అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఏసీబీ వలలో కారేపల్లి రెవెన్యూ ఇన్స్పెక్టర్

కారేపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త



కారేపల్లి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్(ఆర్ఐ) దౌలూరి శుభకామేశ్వరి దేవి ఏసీబీ వలలో చిక్కారు. ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....కారేపల్లి మండలానికి చెందిన ఓ వ్యక్తి దగ్గర ఆర్ఐ శుభ కామేశ్వరి దేవి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ నివేదికను రాసేందుకు పదివేల రూపాయలు డిమాండ్ చేసింది. దీంతో బాధితుడి వద్దనుండి నగదు రూపంలో లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్ గా దొరికిపోయింది. బాధితుని ఫిర్యాదుతో కారేపల్లిలోని ఆమె ఇంటి వద్ద ఎసిబి సిబ్బందితో వలవేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఏదైనా పని చేసేందుకు లంచం అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 నెంబర్కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఫిర్యాదుదారుని వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్**

కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని కోర్ట్ లలో డిసెంబర్ 21న (ఆదివారం) తారీకున జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలనీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. కక్షి దారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం వలన సమయం, డబ్బు అదా అవుతుందని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కొరకై ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు.

కావున అత్యధిక కేసులను పరిష్కరించడం కొరకు పోలీసు అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. యాక్సిడెంట్ కేసులు, సివిల్ కేసులు, చీటింగ్ కేసులు, చిట్ ఫన్డ్ కేసులు, భూతగాదాలు కు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు లావాదేవీల కేసులు, టెలిఫోన్ బకాయిల కేసులు, కొట్టుకున్న కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.